నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 10 సెప్టెంబర్ 2025 పేజీలు 10





# 2.3 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన




రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్‌ఎఫ్‌నగర్, శ్రీరాంనగర్ బస్తీలలో 2.3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, గడ్డం వివేక్ వెంకట స్వామి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగ వివేక్ వెంటకస్వామి మాట్లాడుతూ పేరుకు జూబ్లీహిల్స్ అయినా ఇక్కడ నివసిస్తున్న పేదమధ్య తరగతి ప్రజలు ఎదుర్కుంటున్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పాలన పగ్గాలు చేపట్టిన కాంగ్రేస్ ప్రభుత్వం ఇక్కడ నేటికి ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది ఇందులో భాగంగా రహమత్‌నగర్ డివిజన్ ప్రజలు ఎదుర్కుంటున్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి పెద్ద పీట వేస్తు ఆఆ చోట అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని వివేక్ వెంకట్ స్వామి స్పష్టం చేశారు. తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఏలాంటి అవినీతికి చోటు లేకుండా ఆరు గ్యారెంటీల పథకాలు అమలు పరుచడానికి కృషి చేస్తున్నాము. బీఆర్ఎస్, బీజేపి పార్టీ నాయకుల మోసపూరిత పూకార్లను నమ్మకుండ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వానికి అండగా ఉంటు రాపున్న ఎన్నికల్లో హస్తం గుర్తు అభ్యర్థి గెలుపుకు ప్రతీ వక్కరు కృషి చేయాలని పార్టీ నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజి ఎంపి అంజన్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ చైర్మెన్ మాల్‌రెడ్డి రాంరెడ్డి, మాజి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్, కాంగ్రేస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జియాగూడ స్లాటర్ హౌజ్ ఆధునికీకరణ
# పనులను త్వరగా ప్రారంభించాలి

- పరిశుభ్రతకు పెద్ద పీట వేయాలి
- జియాగూడ స్లాటర్ హౌజ్ తనిఖీ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ ఆదేశం



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : జియాగూడ స్లాటర్ హౌజ్ ఆధునికీకరణ పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలనీ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మంగళవారం కార్వాన్ సర్కిల్‌లోని జియాగూడ కమేళా స్లాటర్ హౌస్‌ను ఖైరతా బాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, చీఫ్ ఇంజనీర్ (మెయింటెనెన్స్) సహదేవ్ రత్నాక ర్, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ అబ్దుల్ వకీల్ లతో కలసి తనిఖీ చేశారు.స్లాటర్ హౌస్ ఆధు నికీకరణ కు ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందున త్వరగా టెండర్లను పిలిచి పనుల ను త్వరగా ప్రారంభం అయ్యేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు .ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల ఉండేలా చూడాలని కమిషనర్ ప్రాజెక్టు ఇంజినీర్లకు ఆదేశించారు. పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ప్రజారోగ్య రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త, నిర్మాణ వ్యర్థాలు తక్షణ మే తొలగించాలని, శుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టండి

## చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీని సందర్శించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలోగల కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీని మంగళవారం ఉదయం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సందర్శించారు. తెలంగాణ రాష్ట్రానికే ఎంతో తలమానికంగా ఉండడంతో, ఇక్కడ నూతన భవనాల నిర్మాణాలు,పాత భవనాల పునరుద్ధరణ తదితర అంశాలపై యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ్,సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతోకల్సి యూనివర్సిటీ దర్బార్ హాల్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన భవనాలు చేపట్టేందుకు టెండర ప్రక్రియ పూర్తి అయిందని,రాష్ట్ర ముఖ్యమంత్రి దార్మికత, ఆలోచనలకు అనుగుణంగా విశ్వవిద్యాలయ అభివృద్ధి, మహిళా శక్తిని మరింతగా ప్రొత్సహించడం జరుగుతుందన్నారు. నూతన



భవనాల నిర్మాణంతోపాటు పాత భవనాల పునరుద్ధరణ పనులనుకూడ త్వరితగతిన చేపట్టాలని, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశి ంచారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున నిర్దేశించిన సమయానికిక పనులను పూర్తి చేయాలని,ఏక్కడకూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలన్నారు. పనుల పరిశీలనకై నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశిం చారు. యూని వర్సిటీలోని నూతనంగా

మిగతా 2లో

## తెలంగాణ ఉద్యమకారులకు
# గొప్ప స్ఫూర్తినిచ్చిన ప్రజాకవి కాళోజీ

- ప్రజాకవిని స్మరించుకొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు
- ప్రముఖ కవయిత్రి నెల్లుట్ల రమాదేవికి కాళోజీ సాహితీ పురస్కారం ప్రదానం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 9: తెలంగాణ ఉద్యమకారులకు గొప్ప స్ఫూర్తినిచ్చిన ప్రజాకవి కాళోజీ అని ఆయనను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గురువారం రవీంద్రభారతిలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతి వేడుకలను, తెలంగాణ భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ .. కాళోజీ తన జీవితకాలంలో జరిగిన ప్రతి ఉద్యమాన్నీ ఊపిరిగా మార్చుకుని, వాటిలో తన వంతు పాత్రను చురుగ్గా పోషించారని తెలిపారు. సమకాలీన సమాజంపై ఆయన ప్రభావం అపారమైనదని,

మిగతా 2లో

## నాంపల్లి మండల కార్యాలయంలో కాళోజీకి ఘనంగా నివాళులు అర్పించిన తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా గుర్తించిన నేపథ్యంలో మంగళవారం నాంపల్లి మండల కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్ ప్రత్యేకంగా మండల డిప్యూటీ తహసిల్దార్ విశ్వేశ్వర్,మండల సిబ్బందితోకల్సి కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు రచించిన సాహిత్య రచనలు, ప్రతిభావంతమైన ఉపన్యాసాలు,సమాజానికి చేసిన విశేష కృషిని తెలంగాణ ప్రజలు ఏవ్వరుకూడా కాళోజిని మర్చిపోరన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా సెప్టెంబరు,9వ తేదిని కాళోజి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తెలంగాణ బాషా దినోత్సవంగా జరుపుకోవడం ఆయనపట్ల భాషా,సాహిత్యం సేవలకు ఇచ్చిన గౌరవమని ఆయన చెప్పారు. తెలుగు,ఉర్దు,హిందీ, మరాఠి,కన్నడ,ఇంగ్లీషు భాషల్లో సమాన ప్రావీణ్యం కలిగిన కాళోజీ తన కవిత్వంద్వారా సామాజీక సమస్యలు, ప్రజల కష్టాలు,పోరాటాలు,ఆశయాలను ప్రతిభింబించాలని,ఆయన రచనలు కేవలం సాహిత్యమే కాకుండా సామాజీక చైతన్యానికి ఆయుధంగా నిలిచాయని ఆయన గుర్తు చేశారు. కాళోజి సాహిత్య,సామాజీక సేవలను గుర్తించి, 1992లో భారత ప్రభుత్వం ఆయనకు ప్రత్యేకంగా పద్మ విభూషణ్ పురస్కారంను ప్రధానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల సిబ్బంది శివ,ఆశోక్,జునైద్ ,వైష్ణవి,శ్యామల,జ్యోతి,ఆశోక్, బాల్‌రాజ్,సాయికిరణ్,పోచయ్యలు పాల్గొని,కాళోజీ నారాయణరావుకు ఘనంగా నివాళులు అర్పించారు.

## ఈనెల 17వ తేది నుంచి స్వస్థ్ నారీ–స్వశక్తి పరవార్ అభియాన్ కార్యక్రమం–డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వేంకటేశ్వర్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా సెప్టెంబరు,17వ తేదినుంచి అక్టోబరు,2వ తేదిరకు "స్వస్థ్ నారీ–స్వశక్తి పరివార్ అభియాన్ (అతివా ఆరోగ్యమస్తు) కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నందున, ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వేంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ప్రత్యేకంగా జిల్లా ప్రొగ్రామ్ అధికారుల,జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డా. వేంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ సెప్టెంబర్,17వ తేదిన,అక్టోబరు,రెండో తేదిల్లో ప్రత్యేకంగా మెగా హెల్త్ క్యాంపులను ప్రత్యేకంగా క్యాంపుల స్పెషలిస్ట్ వైద్యులచే నిర్వహించడం జరుగుతుందన్నారు. సెప్టెంబరు,18నుంచి అక్టోబరు,ఒకటవ తేదివరకు ప్రతి రోజు 10 ఆరోగ్య క్యాంపులును స్పెషలిస్టు వైద్యులచే నిర్వహించడం జరుగుతుందని,నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో,నాలుగు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు,ఒక సామాజీక ఆరోగ్య కేంద్రం,ఒకటి ప్రైవేట్ ఆసుపత్రిలో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. హెల్త్ క్యాంపులో 1. మహిళల ఆరోగ్య సంరక్షణకు స్క్రీనింగ్ ప్రక్రియ,2. మాతృ,శిశు సంరక్షణ స్క్రీనింగ్,3.మహిళలకు,యుక్త వయసు బాలికలకు రుతు సంబంధ సమస్యలు పోషకార అవగాహన,4. టి.బి. స్క్రీనింగ్ చికిత్స ద్వారా టిబి ముక్తు అభియాన్ కార్యక్రమం,ఇతర స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల ఆరోగ్య సమస్యల పరిష్కారంకోసం హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ



క్యాంపులో స్పెషలిస్ట్ వైద్యులచే స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ క్యాంపులో రక్తదాన శిబిరాలుకూడ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ హెల్త్ క్యాంపులను ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ ,నగరాలు,గ్రామాల్లోని యువజన సంఘాలు,స్వయం సహాయక మహిళా సంఘాలు,స్వచ్ఛంధ సంస్థలు,ప్రముఖుల సమన్వయంతో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. మెగా హెల్త్ క్యాంపులు జిల్లా కలెక్టర్‌గారి ఆదేశాలమేరకు ఇతర శాఖలు,వివిధ సంఘాల సమన్వయంతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రొగ్రామ్ అధికారులు డా. విజయ పూర్ణిమ, డా. గీత, డా. విజయలక్ష్మి,డా. నాగేంద్రబాబు,డా. రాధిక,డా. పూనమ్,డా. రాకేష్,డెమో కె.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లాకు 43మంది జి.పి.ఓ.పోస్టుల మంజూరు
### –జిల్లా కలెక్టరేట్ ఇన్‌ఛార్జీ ఏ.ఓ. విజయలక్ష్మి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల5వ తేదిన మాదాపూర్‌లోని హైటెక్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి సారధ్యంలో పూర్వ వి.ఆర్.ఓ.లకు,వి .ఆర్.ఏ. లకు గ్రామ పాలక అధికారు లుగా అర్హత పొందిన హైదరాబాద్ జిల్లానుంచి 43 మంది జి.పి.ఓ.లకు నియామక పత్రాన్ని అందుకున్నారు. హైదరాబాద్ జిల్లాకు 43 మంది జి.పి.ఓ.పోస్టులు మంజూరు అయిన వారు,ఇంతకుముందే వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న వారు,సంబంధిత శాఖల ఉన్నతాకారులనుంచి రిలీవ్ ఆర్డర్ తీసుకుని,హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో సోమ,మంగళవారం రోజుల్లోనే 11 మందివరకు జైనింగ్ అయినట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ఇన్‌ఛార్జీ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ విజయలక్ష్మి మంగళవారం "మేజర్‌న్యూస్"కు తెలిపారు. జి.పి.ఓ.లుగా నియామకం అయి,హైదరాబాద్ జిల్లాకు కేటాయించిన వారందరు 15 రోజుల్లో జిల్లా కలెక్టరేట్‌లో రిపోర్టు చేయ వల్సి ఉందన్నారు. జిల్లాకు కేటాయించిన 43 మంది జి.పి.ఓ.లను జిల్లాలోని 16 మండలాల్లో వారికి తగిన పోస్టింగ్ ఇస్తామని ఆమె పేర్కొన్నారు. పూర్వ వి.ఆర్.ఓ.లు,వి.ఆర్.ఏ.లు కొత్తగా జి.పి.ఓ.లు సరికొత్త పోస్టింగ్‌ను పొంది,మరో 12 రోజుల్లో జిల్లాలోని మండల,ఆర్డీవో కార్యాలయాల్లో దర్శనమిస్తారు.

## టీఐఎఫ్ఎఫ్ ఫిల్మ్ కాంటెస్ట్ ః సూరోజు మంజుల



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ ఇంటర్నేషినల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆధ్వర్యంలో అక్కినేని నాగేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని ఫిల్మ్ కాంటెస్ట్ నిర్వహిస్తు న్నార. 48గంటల ఛాలెంజింగ్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు సూరోజు మంజుల ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. సినిమా మీద ఆసక్తి ఉన్న సృజనాత్మకతతో కొత్త కథలను రూపొందించాల నుకునే వారందరికి ఇది అద్భుతమైన అవకాశమని , దరఖాస్తు చేసు కోవాలని ఆమె కోరారు. వివరాలకోసం 81790 61865 నెంబర్‌కు సంప్రదించాలని సూరోజు ఓ పత్రికాప్రకటనలో కోరారు.

## నకిలీ రెవెన్యూ అధికారుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు రిపోర్టర్ల అరెస్ట్



ఎల్బీనగర్, మేజర్ న్యూస్: ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు నకిలీ రిపోర్టర్లను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరు వి3, విశ్వంబర ఛానల్‌లలో రిపోర్టర్లుగా పనిచేస్తూ, రెవెన్యూ శాఖ అ ది కా ం ు ల వ ు ని నమ్మబలికుతూ, అనుమతి లేకుండా బోర్లు వేస్తున్న వ్యక్తులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టయిన నిందితులు: రాచకొండ సతీష్ (32), ప్రైవేట్ ఉద్యోగి, వి3 రిపోర్టర్, గడ్డి అన్నారం, దిల్‌సుఖ్ నగర్, శ్యామకూరి శివ గౌడ్ (శివ) (36), ప్రైవేట్ ఉద్యోగి, విశ్వంబర ఛానల్, గడ్డి అన్నారం, దిల్‌సుఖ్ నగర్. మూడో నిందితుడు దామెర నాగ ఫణీంద్ర (ఫణి) పరారీలో ఉన్నాడు. స్వాధీనం చేసిన వస్తువులు: నిందితుల రెండు మొబైల్ ఫోన్లు నేర వివరాలు: నిందితులు అనుమతి లేకుండా బోర్లు వేస్తున్న వారిని రెవెన్యూ అధికారులమని చెప్పి 20%–%30 వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. 2025 ఏప్రిల్ 19న, ఫతుల్లాగూడ ధనలక్ష్మి కాలనీలో పవన్ అనే వ్యక్తి తన ప్లాట్‌లో బోరు వేయించుకుంటుండగా, నిందితులు అతనిని బెదిరించి రూ.20,000/– ఇవ్వాలని డిమాండ్ చేశారు. చివరికి రూ.12,000/–ను గూగుల్ పే ద్వారా శివ అకౌంట్‌కు చెల్లించగా, ఆ మొత్తాన్ని ముగ్గురు పంచుకున్నట్లు పోలీసులు తెలిపారు. తరువాత బాధితుడు ఈ విషయాన్ని తహసీల్దార్ ఉప్పల్ గారికి తెలియజేయగా, ఆమె ఫిర్యాదు ఆధారంగా నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకున్నారు. పోలీసుల హెచ్చరిక: ప్రభుత్వ అధికారులమని చెప్పి డబ్బులు డిమాండ్ చేసే మోసగాళ్లకు ప్రోత్సాహం ఇవ్వకూడదు. ఇలాంటి వారు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## యూరియా కొరకు అన్నదాతల అగచాట్లు

మాడ్గుల, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 09): వానాకాలం పంటల సాగు ఆరంభమై మూడు నెలలు కావస్తున్నా యూరియా కొరకు అన్నదాతలకు అగచాట్లు తప్పడం లేదు.పంటల సాగుకు అనుగుణంగా రైతులకు యూరియా సరఫరా చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందుచూపు లేమా లేక ఉదాసీనతో తెలియదు కానీ.. గతంలో ఎన్నడూ లేని విధంగా యూరియా కొరతతో రైతులు అల్లాడుతున్నారు.ముఖ్యంగా వరి, మొక్కజొన్న, పత్తి పంటలు సాగు చేసిన రైతలు యూరియా కొరకు తెల్లవారుజామున్నే ఫర్టిలైజర్ షాపుల వద్దకు పరుగెత్తుతున్నారు. కాగా ఇప్పటికే మాడ్గుల మండల రైతుల కొరకు ప్రభుత్వం సింగిల్ విండో, రైతు ఆగ్రో సేవా కేంద్రం, ఆధీకృత డీలర్ షాపుల ద్వారా కొంతమేర సరఫరా చేసినప్పటికి ఇంకను చాలమంది రైతులు యూరియా కొరకు ఎదురుచూపుల్లో గడుపుతున్నారు.

IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S. No.3589 OF 2025
BETWEEN:
1. Smt.Pulgam Madhavi D/o Late Keshavapatnam Narayana W/o Pulgam Srinivas, Age: 55 Years, Occ: Household R/o H.No.2-2-935, Vishwabrahmna Street Hanuman Temple, Amberpet, Hyd - 500 013
2. Kola Krishnaveni D/o Late Keshavapatnam Narayana W/o K.Srinivasa Rao, Age: 44 Years, Occ: Household R/o Flat No.302, Sri Sai Venkataramana Residency - 2 Padmanagar, Phase - 2, Qutbullapur, Hyderabad ...Plaintiffs
AND
1. The Tahsildar, Amberpet Mandal, Amberpet, Hyderabad
2. All Concerned ..Defendants
To Defendant No.2
TO WHOMSOEVER IT MAY CONCERNED
Please take notice that the Plaintiffs herein have filed the above suit to declare the Plaintiffs as the legal heirs of deceased Keshavapatnam Narayanawho died on 31-8-2009 for legal status purpose only. The above said case is posted to 26-09-2025 at 10.30 am, in the above Court, if anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents, either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.
// By Order Of the Court //
Tirunagari Sudhakar, Advocate
Flat No.1-8-732/8 Nallakunta,
Hyderabad - 44
Cell: 9399 393939

# నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టండి

**మొదటి పేజీ తరువాయి :**

చేపట్టే అకాడమిక్ బ్లాక్,హాస్టల్,ఆడిటోరియం,స్పోర్ట్స్ బ్లాక్,గెస్ట్ హౌస్,పలు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. తదుపరి యూనివర్సిటీలోని విద్యార్థుల సంఖ్య 7వేలకుపైగా ఉందని,వసతి గృహంలో సుమారు వేయ్యికిపైగా విద్యార్థినులు ఉంటున్నారని,వివిధ విభాగాల్లో అధ్యాపకులు ఐదు వందలవరకు ఉన్నారని కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. చివరగా జిల్లా కలెక్టర్ రంగ్ మహాల్,సిమెంట్రీ,హెజ్రా హౌస్ ప్రాంతాల్లోని పురాతనమైన భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. లోక పావనీ,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, ఈ.ఈ. అనిత, డి.ఈ. ఆశీర్వాదం,నాంపల్లి మండల తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్, డిప్యూటీ తహసిల్దార్ విశ్వేశ్వర్,డా.అరుణ,డా. విజయలక్ష్మితోపాటు వివిధ విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారులకు
# గొప్ప స్ఫూర్తినిచ్చిన ప్రజాకవి కాళోజీ

**మొదటి పేజీ తరువాయి :**మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నరసిం హారావు లాంటి వారు కాళోజీ అంటే అమితమైన గౌరవాభిమానాలు చూపేవారని చెప్పారు. సమాజ గొడవను తన గొడవగా మార్చుకుని నా గొడవ పేరుతో రాసిన కవితలు సమాజానికి మార్గదర్శకాలుగా మారాయని తెలిపారు. ప్రాణం ఉన్నంతవరకు తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప ప్రజాకవి అని, ప్రజా ఉద్యమాలను ముందు ఒడి నడిపించి, చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. ప్రజాకవి కాళోజీ జీవిత చరిత్ర గ్రంథాలను అందరికీ తెలియజేసేలా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో, గ్రామాల్లో ఉండే విధంగా కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమాలకు యువత దూరంగా ఉండటం బాధాకరమని, మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాల్లో మునిగితేలుతూ తమ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మార్పుకు కవులు, కళాకారులు కృషి చేయాలన్నారు. అనంతరం ప్రముఖ కవయిత్రి, రచయిత్రి, కాలమిస్ట్ నెల్లుట్ల రమాదేవికి కాళోజీ సాహితీ పురస్కారం ప్రదానం చేసి సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, కాళోజీ ఫౌండేషన్ సభ్యులు పొట్లపల్లి శ్రీనివాస రావు, సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పులను బేఖాతరు చేస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఏక చక్రాధిపత్యం కోర్టు తీర్పులను బేఖతరు చేస్తూ న్యాయవాదులను అభాసు పాలు చేస్తూ సామాజిక మధ్యల్లో తప్పుడు ప్రచారాలు తనపై చేస్తున్నాడని న్యాయవాది సుంకరి నరేష్ ఆవేదన చెందారు. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వెర్టెక్స్ వర్మ తుక్కుగూడ లో ...సర్వే నెంబర్ 122, 136, 137 , 141 మంఖల్ గ్రామం తుక్కుగూడ మున్సిపాలిటీ , రంగారెడ్డి జిల్లా లో హనుమాన్ సినిమా ప్రొడ్యూసర్ చైతన్య రెడ్డి కి సంబందించిన భూమిలో వెర్టెక్స్ వర్మ రెండెకరాల కబ్జా చేసి 150 ఫీట్ల రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. దీనిపై చైతన్య రెడ్డి అనే మహిళ, న్యాయవాది సుంకరి నరేష్ ను ఆశ్రయించడం జరిగింది. ఇట్టి సమస్య పై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి వర్టెక్స్ వర్మపై ఫిర్యాదు చేసి అన్ని ఆధారాలు, కోర్టు ఉత్తర్వులు హైడ్రా కమిషనర్ కు అందజేశానన్నారు. అయినా రంగనాథ్ నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరించడం జరిగింది. దీనిపై సదరు సుంకరి నరేష్ సామాజిక మాధ్యమాల ద్వారా హైడ్రా అవినీతిని ఆడియో క్లిప్ ద్వారా బయట పెట్టడం జరిగింది. దీనిపై కక్షపూరితంగా హైడ్రా రంగనాథ్ తన ప్రతిష్ట దెబ్బతీసే విధంగా నకిలీ న్యాయవాది అని, తనకు అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేయిస్తున్నాడు. అంతేగాక చైతన్య రెడ్డి దగ్గర రూ 50 లక్షలు హైడ్రా పేరు చెప్పి ముగ్గురు వ్యక్తులు తీసుకున్నారని, ఆమే తరుపున హైడ్రా ఎసిపి తిరుమల్ పిర్యాదు చేయడం జరిగింది. సదరు పోలీసులు కేసు నమోదు చేసినా, హైడ్రా చీకటి కోణాన్ని కప్పి పుచ్చుకోవడానికి చేస్తున్న విష ప్రచారాన్ని ఖండిస్తూ, పూర్తి ఆధారాలతో హైడ్రా నిజస్వరూపాన్ని మీడియా ముందుకు తీసుకొస్తున్న తనకు హైడ్రా రంగనాథ్ వల్ల ప్రాణహాని ఉందని వెల్లడించారు

# బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో

- 13, 14 తేదీలలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో..
- 200 పైగా ఎంఎస్ఎంఈలు ఉత్పత్తులు, సేవలు ప్రదర్శన
- ఈ బీఎన్ఐ గోనాట్ 2025కు ఇరవై వేల మంది సందర్శకులు వచ్చే అవకాశం






హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో ఈనెల 13, 14వ తేదీలలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బీఎన్ఐ గోనాట్ 2025' పేరుతో ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో నిర్వహించనున్నామని బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా తెలిపారు. ఈ వివరాలు తెలిపేందుకు బంజారా హిల్స్ లోని తాజ్ డెక్కన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు రోజుల ఈ ఉత్సవాన్ని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారని చెప్పారు. ఎంఎస్ఎంఈ భవిష్యత్తు, దేశ నిర్మాణంలో వాటి పాత్ర, తెలంగాణ ప్రభుత్వం ఈ రంగాన్ని బలపరచడానికి తీసుకుంటున్న ప్రయత్నాలపై ఫైర్‌సైడ్ చాట్లో పాల్గొననున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, సెమినార్ ఇదన్నారు. బీఎన్ఐ హైదరాబాద్ ప్రపంచంలో అతి పెద్ద బీఎన్ఐ రీజియన్ అన్నారు. 400 పరిశ్రమల్లో 4,000 పైగా వ్యాపార యజమానులతో విస్తరించిన నెట్‌వర్క్ అన్నారు. ఈ నగరంలో 13వ సంవత్సరం పూర్తి చేసుకుంటూ.. గోనాట్ ఐదో ఎడిషన్ కు ఆహ్వానం పలుకుతుందన్నారు. భారతదేశం, మధ్యప్రాచ్యం, ఇతర దేశాల నుంచి ఇరవై వేలకు పైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ బీఎన్ఐ గోనాట్ 2025 స్థానిక వ్యాపారులను గ్లోబల్ స్టేజ్‌కి తీసుకెళ్లడానికి అనువైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు.

ఇది కేవలం ఒక ఎక్స్‌పో మాత్రమే కాదన్నారు. ఇది సహకారాలకు జన్మనిచ్చే, ఆలోచనలకు రెక్కలు విప్పే ఎకోసిస్టం అన్నారు. ఈ వేదిక వందలవేల ఎంఎస్ఎంఈలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి, తమ పరిధిని విస్తరించడానికి సహాయపడిందని తెలిపారు. గోనాట్ 2025లో ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని చెప్పారు.

# గీతంలో ఘనంగా కాళోజీ 111వ జయంతి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తెలంగాణ కవి, రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణరావు 111వ జయంతిని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్టూడెంట్ లైఫ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ కాళోజీ నారాయణరావు (9 సెప్టెంబర్ 1914 %–%13 నవంబర్ 2002) ప్రజా కవిగా ప్రసిద్ధి చెందారు. తన రచనల ద్వారా సామాజిక స్పృహను పెంపొందించడంతో పాటు మానవ విలువలను ప్రతిబింబించిన ప్రముఖ సాహిత్యవేత్త. ఆయన అపార కృషికి గుర్తింపుగా, 1992లో కాళోజీకి పద్మవిభూషణ్ అవార్డును ఇచ్చి కేంద్ర ప్రభుత్వం సత్కరించగా, ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా, గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు పుష్పగుచ్ఛాలు అర్పించి, కాళోజీ శాశ్వత వారసత్వాన్ని గుర్తుచేసుకున్నారు. వెరపులేని రచయితగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాన్య ప్రజల గొంతుకగా ఆయన పాత్రను ప్రోవీసీ కొనియాడారు. కాళోజీ రచనలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని, తెలంగాణ సాంస్కృతిక గుర్తింపునకు చిహ్నాంగా ఉన్నాయన్నారు. గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం %–% క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, బోధన, బోధనేతర సిబ్బందితో పాటు పలువురు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజా కవికి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ యొక్క గొప్ప సాహిత్య, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటం, ప్రోత్సహించడం పట్ల గీతం నిబద్ధతను ఈ స్మారక కార్యక్రమం ప్రతిబింబించడంతో పాటు విద్యార్థులలో సామాజిక బాధ్యత విలువలను కూడా పెంపొందిస్తోంది.

# గణనాథులకు ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా చందా నగర్ డివిజన్ ,కొండాపూర్ డివిజన్ పరిధి లోని మార్తాండ్ నగర్, ప్రేమ్ నగర్ బి బ్లాక్ కాలనీలలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు ఏర్పాటు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో ఎమ్మెల్యే గాంధీ కాలనీ వాసులతో కలిసి లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు ,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు .

# కాగితం విలాస వస్తువు కాదు.. అధిక పన్ను తగ్గించాలి

- 18 నుంచి 5 శాతానికి జీఎస్టీ తగ్గించాలి
- తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్




హైదరాబాద్, మేజర్ న్యూస్ : కాగితం విలాస వస్తువు కాదని, ఇది అత్యవసర వస్తువని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ తెలిపారు. కాగితంపై విధిస్తున్న అత్యధిక జీఎస్టీ తగ్గించాలని కోరారు. ఈ మేరకు బేగంపేటలో ఉన్న ది ప్లాజా హొటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, వృత్తిదారులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ, ఇంకా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. ఇటీవల జీఎస్టీని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జీఎస్టీ ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జీఎస్టీ అయితే, రూ.82.60 అవుతుందని పేర్కొన్నారు. అంటే కేజీపై అదనంగా రూ.9 అంటే దాదాపు 12 శాతం భారం పడుతుందని వాపోయారు. నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు.

భారతదేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. చక్కెరగడ, టమాటాల వలే సుబాబుల్, కసురినా, వెదురు, యూకలిప్టస్ వంటి చెట్లను పాడుబడిన భూములపై సాగు చేసి నాలుగైదు ఏళ్లకు ఒకసారి కోస్తారన్నారు. రైతులకు నాట్లను పంపిణీ చేసి పచ్చదనాన్ని పెంచడం, గ్రామీణ ఆదాయాన్ని ప్రోత్సహించడం చేస్తున్నామన్నారు. ఈ విధంగా పరిశ్రమ వంద శాతం పర్యావరణహితంగా ఉంటుందన్నారు. 71 శాతం కాగితం రీసైకిల్ చేసిన వ్యర్థ కాగితం నుంచి తయారవుతుందని చెప్పారు. 21 శాతం వ్యవసాయ అవశేషాలు (బగాస్, గోధుమ తొక్కలు), కేవలం 8 శాతం కొత్త పల్ప్ నుంచి తయారవుతుందన్నారు. వ్యర్థ కాగితం పై జీఎస్టీ ఐదు శాతం ఉన్నా.. తయారైన కాగితం, బోర్డులపై 18 శాతం జీఎస్టీ విధిస్తున్నారని తెలిపారు. ఎంసెట్, సివిల్ సర్వీసులు, ఎంబీబీఎస్, సీఏ, వంటి పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఒక్కో టర్మ్‌లో 250 నుంచి 300 కిలోల కాగితం వాడతారన్నారు. 18 శాతం జీఎస్టీ వల్ల 24 కోట్ల పిల్లలు, యువతకు విద్య ఖరీదవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధమన్నారు.

ప్లాస్టిక్‌కు బదులు షాపింగ్, ఈ–కామర్స్, కిరాణా, డెలివరీలలో కాగితం సంచులు విస్తృతంగా వాడుతున్నారని తెలిపారు. అధిక శాతం కాగితం సంచులు రీసైకిల్ చేసిన వ్యర్థ కాగితం నుంచే తయారవుతున్నాయని చెప్పారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL I ADDL. SENIOR CIVIL JUDGE M.M. DIST. AT: NEREDMET, MALKAJGIRI
0•.S.No. 631 of 2025
Between,
Kuthuru Vardhini & others. ..Plaintiffs
And
1. All Concerned,
2 The Tahsildar, Medipally Mandal,
...Defendants
To.
All Concerned
The General Public are hereby informed that the above suit is filed against you for Declaration seeking that the plaintiffs are the only Legal Heirs of Kuthuru Shashidar Reddy who died intestate on 08-07-2008 who was the owner of the House No. 6-44/3, Plot No. B-44 Part of Middle Part, In Sy. No.116 Part, admeasuring 103 Sq.yds., or 86.15 Sq.mtrs., (Out of 355 Sq.yds.. or 296.78 Sq.Mtrs,) Situated at Medipally Village, the then Ghatkesar Mandal, presently Medipally Mandal, the then Ranga Reddy District, presently Medchal-Malkajgiri District
The above case is posted on 09-10-2025 for your appearance. If any body is having any objections / Claim in respect of the above suit may appear before the Hon'ble Court on 09-10-2025 at 10:30 A.M in person or through Advocate, failing which the matter will be decided ex-parte.
//By the order of Horible Court//
T. Rathnaiah, Advocate
#Flat No. 304, Hari Priya complex, 2nd Floor, Habsiguda X Road, Hyderabad. Cell: 9849484391

IN THE COURT OF THE HONBLE PRL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT
AT:: KUSHAIGUDA
OS.NO 528 OF 2025
BETWEEN:
V Kalavathi & 1 another
...PLAINTIFF'S
AND
The Tahsildhar and All Concerned ...DEFENDANT'S
Please take notice that the petitioners have the above OS. No.528 of 2025 against you all concern for grant of legal heir certificate in favour of the Plaintiff's and the said 0.S is posted to 22-09-2025 for your appearance before the honble court. If you fail to appear before theabove said court on 22-09-2025 at 10:30 AM, the matter will be decided in your appearance.
// By the Order of the Court //
G. MADHU SUDHAN B.A., LLB
ADVOCATE TS/1408/2019
VARDHA ASSOCIATES
H.NO: 1-5-1055/221, NYAYALOK STREET,
HMT OFFICERS
ALWAL, SECUNDERABAD-10
MOBILE: 8328654366

# ఎలివేటర్లపై జీఎస్టీ తగ్గించి.. లిఫ్ట్ చట్టం తేవాలి

## ప్రభుత్వానికి ఎలివేటర్ అసోసియేషన్ వినతి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రస్తుతం ఎలివేటర్లపై ఉన్న 18% జీఎస్టీ విషయంలో పునరాలోచించాలని తెలంగాణ ఎలివేటర్ అసోసియేషన్ (టీఈఏ) కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. జీఎస్టీని తగ్గిస్తే దేశంలో అందుబాటులో గృహనిర్మాణంపై సానుకూల ప్రభావం పడుతుందని తెలిపింది. దేశంలో వృద్ధుల సంఖ్య పెరుగుతుండడం, నగరాల్లో ఆకాశహర్మ్యాలు వస్తుండడం వల్ల ఎలివేటర్లు ఇప్పుడు విలాసవస్తువులు కావని, అవి అత్యవసరం అయ్యాయని, వాటివల్ల అందరికీ భద్రత ఉంటుందని అసోసియేషన్ నాయకులు విలేఖరుల సమావేశంలో తెలిపారు. విలేకరులను ఉద్దేశించి తెలంగాణ ఎలివేటర్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా అవినాష్ మాట్లాడుతూ, "చిన్న, మధ్యతరహా ఎలివేటర్ ఉత్పత్తిదారులు, ఇన్‌స్టాలర్లు తెలంగాణలో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు ఈ విషయమై మొరపెట్టుకున్నా రాష్ట్రంలో ఒక నియంత్రణ ఫ్రేంవర్క్ పరిధిలోకి రాకుండానే ఈ పరిశ్రమ కొనసాగుతోంది. పొరుగురాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంవత్సరం ఏప్రిల్ 12న లిఫ్ట్ చట్టం తీసుకొచ్చారు. తెలంగాణలోనూ ఇలాంటి విధానం ఒకటి వీలైనంత త్వరగా తేవాలి. ప్రత్యేకంగా లిఫ్ట్ చట్టం ఉండడం వల్ల పరిశ్రమ కార్యకలాపాలు క్రమబద్ధం అవుతాయి. స్పష్టమైన భద్రతా ప్రమాణాలు నిర్దేశించవచ్చు, వినియోగదారులకు నాణ్యతను అందించవచ్చు. ఎలివేటర్లు ఇప్పుడు విలాసం కాదు, అవసరం. ముఖ్యంగా వైద్యపరమైన అవసరాలున్న సీనియర్ సిటిజన్లకు, బహుళ అంతస్థుల భవనాల్లో నివసించే కుటుంబాలకు ఇవి చాలా అవసరం" అని చెప్పారు. ఒక్క హైదరాబాద్‌లోనే ఇప్పటివరకు 5వేల ఎలివేటర్లు ప్రతినెలా ఇన్‌స్టాల్ అవుతున్నాయని, సగటున ఒక్కోదానికి రూ.8 లక్షలు ఖర్చవుతుందని, అంటే నెలకు ఇందులో రూ.400 కోట్ల మార్కెట్ ఉందని సంఘం ప్రతినిధులు చెప్పారు. 18% జీఎస్టీ వంతున ప్రభుత్వానికి ప్రతినెలా రూ.72 కోట్లు వీటినుంచి వస్తోందని, అయితే ఇంత పెద్దమొత్తంలో పన్ను వేయడం వల్ల బడ్జెట్ గృహనిర్మాణ ప్రాజెక్టుల్లో లిఫ్టులు పెట్టించుకోవడానికి ప్రజలు వెనకాడుతున్నారని తెలిపారు.

## జిఎస్టిలో సంస్కరణ పేద మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం.. వడ్డేపల్లి రాజేశ్వరరావు

### కంచి మహేందర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జీఎస్టీలో సంస్కరణ పేద, మధ్యతరగతి ప్రజలకు, చిన్న, పెద్ద వ్యాపారాలకు ప్రయోజనం చేకూరుస్తుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. ఫతేనగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ నిత్యావసరాలు ఆహార పదార్థాల పైన పన్ను 18 శాతం 12% నుంచి, ఐదు శాతం, జీరో శాతం తగ్గింపు తీసుకురావడం అనేది గొప్ప విషయమని అన్నారు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతిని దృష్టిలో పెట్టుకొని తీసుకువచ్చిన ఈ పన్ను తగ్గింపులు, స్వతంత్ర భారతదేశంలో వచ్చిన గొప్ప పన్ను సంస్కరణలో ఒకటిగా నిలబడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘు యాదవ్ సతీష్ గౌడ్ బానీష్, రఘు, శివ, ఉషారాణి, మహాలక్ష్మి, అశోక్, వినీత్ యాదవ్, బత్తి రమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు




# అత్యధిక ప్రోటీన్‌తో ఆటాను విడుదల చేసిన ఐటీసీ




హైదరాబాద్: భారతదేశపు నంబర్ వన్ ప్యాకేజ్డ్ ఆటా ఆశీర్వాద్ తమ కొత్త ఆవిష్కరణ "అత్యధిక ప్రోటీన్‌తో ఆశీర్వాద్ గోధుమపిండిని ప్రకటించింది. ఈ కొత్త ఆవిష్కరణ రోజూవారీ ప్రోటీన్ ఆవశ్యకత ఎక్కువమంది వినియోగదారులకు అందుబాటులో ఉంచే లక్ష్యాన్ని కలిగి ఉంది. శక్తి, ఉత్సాహం, పూర్తి సంక్షేమాన్ని మద్దతు చేయడంలో ప్రోటీన్ బాధ్యతతో పాటు చైతన్యం పెరుగుతుండటంతో, తమ రోజూవారీ ప్రోటీన్ అవసరాలను నెరవేర్చడానికి భారతదేశపు వినియోగదారులు వివిధ మూలాధారాలను చురుకుగా కోరుకుంటున్నాయి. అయితే, నాణ్యతతో కూడిన ప్రోటీన్ ఆధారాలు వ్యయభరితంగా ఉండటం, సాంస్కృతిక ఆహారపు అలవాట్లు మొదలైన ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఆశీర్వాద్ హై ప్రోటీన్ ఆటా ఇప్పటికే భారతీయుల నిత్య ఆహారంలో భాగంగా ఉన్న 'రోటీల' రూపంలో ప్రోటీన్ ఆవశ్యకతను చేర్చడానికి, నెరవేర్చడానికి ఒక సరళమైన మార్గం.మార్కెట్ నాయకునిగా, ఆశీర్వాద్ మార్కెట్ కు నిరంతరంగా కొత్త రకాలను తెస్తోంది మరియు ఆవిష్కరిస్తోంది, వినియోగదారుల వెసులుబాటుకు అనుగుణంగా సులభమైన, హామీతో కూడిన పరిష్కారాలను అందిస్తోంది. ఈ కొత్త ఆఫరింగ్‌ను ఎంతో ఆలోచనాత్మకంగా ఎంపిక చేసిన గోధుమ, 10 శాతం సోయా (పూర్తి ప్రోటీన్ కు మూలాధారం), శెనగలు, మరియు ఓట్స్ మిశ్రమంతో రూపొందించబడింది మరియు ప్రతి 100 గ్రాకి 15 గ్రా ప్రోటీన్ చొప్పున రోటీ యొక్క మృదుత్వం, రుచిని నిలిపి ఉంచింది. ఈ పిండి నుండి రోజుకు కేవలం 3 రోటీలు తింటేనే రోజూవారీ ప్రోటీన్ ఆవశ్యకతలో 1/4వ వంతు నెరవేర్చడంలో సహాయపడగలదు అని ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ ఆపరేటింగ్ ఆఫీసర్ అను రుస్తగి తెలిపారు. "గతంలో ప్రోటీన్ వినియోగం గురించి జిమ్ లకి వెళ్లేవారు, ఫిట్ నెస్ పట్ల ఆసక్తి గల వారికి లేదా పిల్లలకు ప్రోటీన్ అధికంగా గల ఆహారాన్ని ఇచ్చే తల్లులు వంటి పోషకాల-స్పృహ కలిగిన వ్యక్తులకు విలక్షణంగా ఉండేది. చురుకైన జీవనశైలిని నిర్వహించడానికి ప్రోటీన్ యొక్క ప్రాధాన్యత గురించి విస్తృత శ్రేణి వినియోగదారుల్లో పెరిగిన సంభాషణల వలన ఈ పరిస్థితి ఇప్పుడు మారింది. పోషకాల గురించి శ్రద్ధవహించడం అనేది ఇంటి నుండి ,ప్రతి భోజనంతో పాటు ప్రారంభమవుతుందని ఆశీర్వాద్‌లో మేము విశ్వసిస్తాం అన్నారు. హై ప్రోటీన్‌తో ఉన్న ఆశీర్వాద్ ఆటాతో తయారైన రోటీలు రాబోయే రోజుల్లో భారతదేశపు కుటుంబాల కోసం ప్రోటీన్ సమృద్ధిగా ఉన్న ఆహారంగా ఉపయోగపడుతుందని మేము ఆశిస్తున్నాం." హై ప్రోటీన్‌తో ఆశీర్వాద్ ఆటా ఢిల్లీ, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలోని ఇ-కామర్స్ ప్లాట్ ఫాంలలో 1 కేజీ, 5 కేజీలలో లభిస్తోంది. అని చెప్పారు.

## ప్రతినిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రతినిత్యం ప్రజాసేవలో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. మంగళవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతు లు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గత పన్నెండేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తున్నామని అన్నారు. నిత్యం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## జలమండలిలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): పద్మవిభూషణ్, ప్రజాకవి, స్వర్గీయ శ్రీ కాళోజీ నారాయణ రావు గారి 111వ జయంతిని 9 సెప్టెంబర్ మంగళవారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జలమండలి పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, ఆపరేషన్స్ డైరెక్టర్ వినోద్ భార్గవ, సీజీఎమ్ లు పద్మజ, సురేష్ లతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## అధిక వాటర్ బిల్లులను అరికట్టాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: కొత్తగా నిర్మిస్తున్న ఇండ్లకు నూతన వాటర్ కనెక్షన్లు ఇచ్చి అధిక బిల్లులు వసూలు చేస్తున్నారని, దీనిని వెంటనే అరికట్టాలని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కీసరి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హయత్ నగర్ వాటర్ బోర్డు అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రంగారెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ కాలనీలో కొత్తగా వాటర్ కనెక్షన్ తీసుకున్న వినియోగదారులకు అధిక బిల్లులు వేసి ఇబ్బందులు పెడుతున్నారని, దీనిపై విచారణ జరపాలని కోరారు. వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందిస్తూ సమస్యను పరిశీలించి, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పబ్బు సత్యనారాయణ, మోషయం నరహరి, గంగుల శ్రీనివాస్ రెడ్డి, నాయిని శ్రీనివాస్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆయుర్వేదిక్ రిటైర్డు ప్రొ. డా. బి. నర్సింహామూర్తి జన్మదినోత్సవ వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డా.బి .ఆర్.కె.ఆర్.ప్రభుత్వ ఆయుర్వేదిక్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్,రిటైర్డు ప్రొ. డా. బి. నర్సింహా మూర్తి 78వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డా. బి.నర్సింహామూర్తిని తోటి డాక్టర్లు, ఆత్మీయులు,బంధుమిత్రులు, సుందరయ్య పార్కు వాకర్స్ అందరుకల్సి ప్రత్యేకంగా డా. బి. నర్సింహా మూర్తిని ప్రత్యేకంగా సుభాష్‌చంద్రబోస్,డా. మోహన్‌దాస్ ,కులకర్ణి, అనిల్‌కుమార్, వివేక్,రాప్తి ప్రసాద్,నర్సిం గ్‌రావు, శ్రీకాంత్, చంద్రశేఖర్,బాల్‌రాజ్, సూర్యప్రకాష్ లుకల్సి పుష్పగుచ్ఛం అంద జేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, కేక్‌ను కట్‌చేసి,కేక్‌ను డా. నర్సింహామూర్తికి తినిపించి,జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు.

# కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో నాసిరకం ప్రసాదం పంపిణీ

▶▶ ఆలయ సిబ్బంది నిర్లక్ష్యంపై భక్తుల ఆగ్రహం ▶▶ సిబ్బంది నిర్లక్ష్యానికి ఆలయ ఈవో పాలక మండలి బాధ్యత వహించాలని భక్తుల డిమాండ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ప్రసిద్ధి చెందిన కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో భక్తుల మనోభావాలు దెబ్బతీసే సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం.ఆలయంలో ప్రసాదం నాణ్యత పై నిర్లక్ష్యం భక్తుల ఆగ్రహానికి కారణమైంది. ఆలయంలో భక్తుడికి ఇచ్చిన పులిహోరలో పురుగులు, కుళ్లిపోయిన ఆహారం కనిపించడంతో ఒక్కసారిగా ఆందోళన గురైన భక్తుడు. ఆ భక్తుడు వెంటనే ఆలయ ధర్మకర్తలకు చూపించగా విషయం వెలుగులోకి వచ్చింది. ప్రతిరోజూ ఆలయంలో నైవేద్యంగా వండి పంపిణీ చేసే ప్రసాదం లో ఇలాంటి నిర్లక్ష్యం జరగడం పట్ల భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది అజాగ్రత్త, పరిశుభ్రత లోపం వల్లే ఈ సంఘటన చోటు చేసుకున్నది వారు ఆరోపించారు. భక్తుల విశ్వాసాన్ని అపహస్యం చేసిన ఆలయ సిబ్బందిపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



ఎంతో ఘన చరిత్ర గల ఆలయంలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న పాలకమండలి, ప్రభుత్వ అధికార యంత్రాంగం పై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి.హనుమాన్ ఆలయం ప్రతి రోజూ భక్తులతో కిటకిటలాడుతుంది. భగవంతుని దర్శించుకుని ఆయన సన్నిధిలో ప్రసాదాలను భక్తితో స్వీకరిస్తే కోరిన కోరికలు తీరతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నాణ్యతా ప్రమాణాలతో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయాలనీ భక్తులు కోరుతున్నారు. ఈ సంఘటనకు కారకులైన సిబ్బంది నిర్లక్ష్యానికి ఆలయ ఈవో, పాలక మండలి బాధ్యత వహించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అనారోగ్య బాధితురాలుకు రూ 25 వేల ఆర్థిక సహాయం అందజేత

## అరుంధతి ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ నిరుపేద మహిళ వైద్య చికిత్స కోసం మౌలాలికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మారెడ్డి రాజశేఖర్ రెడ్డి రూ 15 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఆయనతో పాటు తన స్నేహితుడు కిరణ్ కుమార్ ముది రాజ్ మరో రూ 10 వేలు అందజేశారు. మొత్తం రూ 25,000 వేలు నగదును సోమ వారం సాయంత్రం మౌలాలిలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదు గా బాధితురాలు భర్త మహేష్ కు అందజేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతు న్న పేదల కోసం 'అరుంధతి ఆసుపత్రి'లో ఉచితంగా అందజేస్తున్న వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మానవ సేవే మాధవ సేవ అన్నారు. తన తల్లి పేరుతో ఏర్పాటు చేసిన అరుంధతి ఆసుపత్రి'లో మెరుగైన వైద్య సేవలు లభ్యమ వుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. మల్కా జిగిరి నియోజకవర్గంలోని మల్కాజిగిరి, మౌలాలి, నేరేడ్ మెట్ అల్వాల్ తదితర ప్రాంతాల నుంచి ఇటీవల కాలంలో అనేక మంది బాధితులు అరుందతి ఆసుపత్రిలో వైద్య చికిత్స పొంది ఆరోగ్యవంతులుగా ఉన్నారని చెప్పారు. పేదల సంక్షేమం కోసం ఓ మంచి స్ఫూర్తితో ముందడుగు వేస్తున్న మౌలాలి డివిజన్ నాయకుల సేవానిరతి అభి నందనీయమన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి కష్టాలను అర్థం చేసుకుని తమ వంతు ఆర్థిక సహాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మారెడ్డి రాజ శేఖర్ రెడ్డిని, ఆయన మిత్ర బృందం సేవ లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ నాయకులు ఇదే విధంగా ముస్ముందు కూడా సేవా కార్యక్రమాలను కొనసాగించాలని, ఎల్ల వేళలా ప్రజల ఆశీస్సులు, మద్దతు మీకు ఉంటాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకా రుడు మహ్మద్ ఉస్మాన్, సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్, అమీను ద్దీన్, దుంబాల సత్తయ్య, వంశీ ముదిరాజ్, హబీబుద్దీన్, జోగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాగర్ కాంప్లెక్స్ రెసిడెన్షియల్ యూత్ అసోసియేషన్ వారి నవరాత్రి ఉత్సవాలు

▶▶ 60, 116/ రూపాయలు పలికిన స్వామి వారి లడ్డూ ప్రసాదం ▶▶ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

▶▶ అతిధులను శాలువాలతో సత్కరించిన ఉత్సవ కమిటి అధ్యక్షులు కౌలె అభిషేక్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ కాలనీలో సాగర్ కాంప్లెక్స్ రెసిడెన్షియల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి జరిగిన స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమం, నిమజ్జనం కార్యక్రమంలో బిసి జె.ఎ.సి చైర్మన్ కుందారపు గణేష్చారి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కైలె జగన్నాదంలతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఉత్సవాలలో బాగంగా నిర్వహించిన స్వామి వారి మొదటి లడ్డూను వేలం పాటలో కాసోజు కిరణ్చారి 60,116/ రూపాయలు, రెండవ లడ్డూను సాయి కిరణ్46,116/రూపాయలకు, మూడవ లడ్డూను బైకాని జగన్ 37,116/రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి లడ్డూ ప్రసాదాలను కైవసం చేసుకున్నవారిని ఉత్సవ నిర్వాహకులు శాలువాలతో సత్కరించి వారికి లడ్డూలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వి. శ్రీనాద్రెడ్డి, యూత్ అధ్యక్షులు కౌలె అభిషేక్, డి. సంతోష్రెడ్డి, జి సాయి రాథోడ్, కె. అన్వేష్, కె. అమర్, యన్. కారుణ్య, బి జనార్ధన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.




# ప్రతి ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన మహోన్నత వ్యక్తి ప్రజా వైతాళికుడు కాళోజీ–జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మహాకవి,ప్రజాకవి కాళోజి నారాయణరావు 111వ జయంతిని మంగళవారం జిల్లా కలెక్టరేట్లో రాష్ట్ర అధికారిక కార్యక్రమంలో భాగంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటచారిలతోకల్సి కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కదిరివన్ పలానీ మాట్లాడుతూ కాళోజిని ప్రజాకవిగా స్మరించుకుంటూ తన ప్రతిభావంతమైన ఉపన్యాసాలు,సమాజానికి చేసిన విశేష కృషిని ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా సెప్టెంబరు,9వ తేదిన ఆయన జయంతిని ప్రభుత్వం తెలంగాణ బాషా దినోత్సవంగా జరుపుకోవడం ఆయన భాషా,సాహిత్యం సేవలకు ఇచ్చిన గౌరవమని ఆయన చెప్పారు. తెలుగు,ఉర్దు,హిందీ, మరాఠి,కన్నడ,ఇంగ్లీషు భాషల్లో సమాన ప్రావీణ్యం కలిగిన కాళోజీ తన కవిత్వంద్వారా సామాజీక సమస్యలు, ప్రజల కష్టాలు, పోరాటాలు, ఆశయాలను ప్రతిభింబించారు.ఆయన రచనలు కేవలం సాహిత్యమే కాకుండా సామాజీక చైతన్యానికి ఆయుధమని అధికారులందరు గుర్తు చేశారు. గ్రంథాలయ ఉధ్యమం,సత్యాగ్రహం,తెలంగాణ ఉధ్యమం,రాజాకర్లకు వ్యతిరేక పోరాటంవంటి ఆనేకక ప్రజా ఉధ్యమాల్లో కాళోజి విశేషమైన కీలక పాత్రను పోషించారని ఆయన చెప్పారు. కాళోజి సాహిత్య,సామాజీక సేవలకుగాను భారత ప్రభుత్వం1992లో ఆయనకు పద్మ విభూషణ్ పురస్కారంను ప్రధానం చేసిందన్నారు. కాళోజీ స్మారకార్థం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆయన జయంతిన ప్రతిష్టాత్మకంగా కాళోజి నారాయణరావు అవార్డును విశిష్ట కవులకు, రచయితలకు ప్రధానం చేస్తుందన్నారు. కాళోజి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక వేడుకగా నిర్వహించి, ఆయనకు ఘనంగా నివాళులు అర్పించడమేగాక ప్రజా సేవ, న్యాయం,నిష్టవంటి విలువలను ఆచరణలో పెట్టుకొని,ఈ తరాలకు గొప్ప సందేశాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి.సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న,గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజీ,జిల్లా కలెక్టరేట్ ఇన్ఛార్జీ ఏ.ఓ. విజయలక్ష్మితోపాటు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువతులు ఫిట్నెస్పై దృష్టి పెట్టాలి

## ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్





హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :యువతులు, మహిళలు ఫిట్నెస్పై ప్రత్యేక దృష్టి సారించి నిత్యం వ్యాయామం, యోగ వంటి ఆరోగ్యాన్ని పెంపొందించే అంశాలను అలవాటు చేసుకోవాలని ప్రముఖ ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్ సూచించారు.నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక ఫిట్నెస్ క్యాంపులో ఆమె మాట్లాడారు. క్షణం తీరికలేని నగర జీవితంలో శారీరక శ్రమ తగ్గిపోవడంతో పలు రకాల వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని చెప్పారు. ముఖ్యంగా యువతులు, మహిళలు ఊబకాయం వంటి సమస్యలతో అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో యుక్త వయసు నుంచే వ్యాయామం, జుంబా, డ్యాన్స్ వంటి ఫిట్నెస్ కార్యక్రమాలు చేయాలని అను ప్రసాద్ సూచించారు. విద్యార్థి దశ నుంచే వ్యాయామానికి సమయం కేటాయించడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే సమస్యలను నివారించవచ్చని కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి ఉదయశ్రీ అనిత పేర్కొన్నారు.

క్యాంపులో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ చంద్ర ముఖర్జీ, ట్రైనర్ అను ప్రసాద్ను అభినందించారు. విద్యార్థులకు స్కిప్పింగ్ రోప్స్, షట్టిల్ బ్యాట్స్, గ్రిప్పర్స్ పంచిపెట్టారు.

# ఫిజియోథెరపి దినోత్సవం...!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : .లైన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య.......మానవ శరీర కదలికలకు ఫిజియోథెరపీ ఎంతగానో ఉపయోగపడుతుందని, దీంతో రోగులు ఉపశమనం పొంది ఆరోగ్య వంతులు అవుతున్నారని 320 ఏ జిల్లా లైన్స్ క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ తాళ్ల అంజయ్య అన్నారు ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భముగా సికింద్రాబాద్లోని లైన్స్ క్లబ్ హాల్లో జరిగిన ఫిజియోథెరపిస్టులను ఆయన సన్మానించి ప్రసంగించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ క్లబ్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అధ్యక్షులు డాక్టర్ సూర్య నారాయణ మాస్టర్ ఆధ్వర్యంలో జరిగింది. రోగులకు ఆయా సంబంధిత డాక్టర్లు ఆపరేషన్ చేసిన తర్వాత రోగి కోలుకునేందుకు ఫిజియోథెరపిస్టు నెలల తరబడి సేవలు అందించడం వల్ల రోగులు త్వరితగతిన కోలు కోవడం జరుగుతుందన్నారు. ఫిజియోథెరపిస్టులు రోగికి ఒక స్నేహితుడిగా, బంధువుగా మారిపోయి సేవలు అందిస్తారని రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ నైనా దేవి అన్నారు రోగుల ఇళ్లకు వెళ్లి ఫిజియోథెరపిస్టులు సేవలు అందించడం రోజురోజుకు పెరుగుతుందని దీంతో ఫిజియోథెరపిస్టులకు ఆదరణ గౌరవం పెరిగిందన్నారు. అపూర్వ లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్య నారాయణ మాస్టర్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అపూర్వ ఆధ్వర్యంలో తాము ఎల్లవేళలా ఆపదలో ఉన్న వారికి, పేద ప్రజలకు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. సేవలందిస్తున్నటువంటి డాక్టర్లకు తాము ప్రతి సంవత్సరం సన్మానించి వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రత్యేకంగా ఈరోజు సన్మానించడం తమ అదృష్టం అని తెలిపారు. భవిష్యత్తులో ఫిజియోథెరపిస్టుల కోసం ఏదైనా లైన్స్ క్లబ్ నుంచి సహాయ సహకారాలు కావాలంటే తాము ఎల్లవేళలా ముందుంటామని వివరించారు. యోగా మాస్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టులు తెర వెనక ఆస్పత్రుల్లో సేవలు అందిస్తుంటారని వారికి తాము అండగా ఉంటామని వివరించారు. లైన్స్ క్లబ్ జిల్లా డైరీ చీఫ్ ఎడిటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాము తరచూ పేద ప్రజలకు సేవలు అందించే వైద్యులకు తాము ఏ విధమైన సహకారానికైనా ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాజీ రీజన్ చైర్పర్సన్ మా శంకర్, ఫిజియోథెరపిస్ట్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సభ్యులు శ్రీదేవి శ్రీకాంత్ ,కిషోర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో 56 ఫిజియోథెరపిస్టులను సన్మానించారు.

## నాయిబ్రాహ్మణుల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పుతా : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నాయిబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో గళం విప్పి పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నేరేడ్ మెట్ నాయిబ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు మంగళ వారం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే ను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులవృత్తి వాసులకు స్థలం కేటా యింపు, 250 యూనిట్ల ఉచిత కరెంటు సబ్సిడీ అమలు, రేషన్ కార్డులు, పింఛన్లు, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, హెల్త్ ఇన్సూ రెన్స్ తదితర సౌకర్యాలు కల్పన తదితర సమస్యలను తన దృష్టికి తెచ్చారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కుని వెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చా రు.వినతిపత్రం అందజేసిన వారిలో నేరేడ్ మెట్ నాయిబ్రాహ్మ ణ సేవా సంఘం అధ్యక్షుడు అంతయ్య, సభ్యులు శ్రీనివాసు లు, మహదేవ్, రవీందర్, శ్రీనివాసు, సాయిబాబా, రాజు, సాయి నాథ్, ముత్యాలు, భూమయ్య, యాదగిరి, సతీష్,



నరసింహ, వినోద్ కుమార్, నిరంజన్, లక్ష్మణ్,బీఆర్ఎస్ నేత మారెడ్డి రాజ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి మూడవ రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 9 : ప్రజానాట్యమండలి మూడవ రాష్ట్ర మహాసభలు 2026 జనవరి 5, 6, 7 తేదీలలో హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించనున్న మహాసభల లోగోను రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాసభల్లో రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 600 మంది ప్రతినిధులు, సినీ, నాటక, సాంస్కృతిక రంగ ప్రముఖులు పాల్గొంటారని వివరించారు. మూడు రోజులపాటు నిర్వహించే వేడుకలలో ప్రజా నాట్యమండలి కళాకారులు సాంస్కృతిక, జానపద కళారూపాలు, ప్రదర్శిస్తారని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా నరసింహ మాట్లాడుతూ.. ఈ మహాసభలు కేవలం సాంస్కృతిక వేడుకలు మాత్రమే కాకుండా, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని సాంస్కృతిక, రాజకీయ, సామాజిక పరిస్థితులను చర్చించే వేదికగా నిలుస్తాయన్నారు. భవిష్యత్తు తరాలకు తెలంగాణ సాంస్కృతిక రంగ ప్రాధాన్యతను తెలియజేసే దిశగా ఈ మహాసభలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. మహాసభలు జయప్రదం కోసం కవులు కళాకారులు, కళాభిమానులు, కళాపోషకులు, సినీ ప్రముఖులు సహకరించాలని కోరారు. లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు ఎండి జబ్బార్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎన్ మారన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శి కళ్యాణ్, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జె.రఘు తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్‌డే వేడుకః టీచర్స్‌డే సెలబ్రేషన్స్ ను టీఆర్ఎస్ఎంఏ (హైదరాబాద్)ఆధ్వర్యంలో నిర్వహించారు. సంస్థ హైదరాబాద్ అధ్యక్షులు కే.ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. షేక్‌సయ్యద్ అమీద్,సంస్థ ప్రధానకార్యదర్శి , మాచర్ల రఘు కోశాధికారి వేడుకను సమన్వయం చేసారు. మమతా హైస్కూల్లో ఈ కార్యక్రమం జరిగింది.జమీమార్టిన్ సీఈఓ ఇంగ్లీష్ క్వెస్ట్,జితేశ్ కుమార్ నేషినల్ హెడ్ ఇంగ్లీష్ క్వెస్ట్, ఆర్.సోమసుందరం, కే.విజయరామరాజు, ఈడీ నాగరాజు ఈ వేడుకలను సమన్వయం చేసారు.పలువురు ప్రభుత్వ ప్రైవేట్ టీచర్స్‌ను సన్మానించారు. కొత్త ఎల్లయ్య మెమోరియల్ హైస్కూల్ హిందీ టీచర్ పొంపి బోరా (ఫస్ట్, సెకండ్ లాంగ్వేజ్ హిందీ)ను ఘనంగా సత్కరించారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్



## క్వార్ట్జ్ సర్ఫేస్ బ్రాండ్ స్పెక్ట్ర తెలంగాణలో విస్తరణ




హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశపు ప్రముఖ లగ్జరీ క్వార్ట్జ్ బ్రాండ్ స్పెక్ట్ర (ఏఆర్ఎల్ గ్రూప్) తెలంగాణలో తన వ్యాప్తిని వేగవంతం చేస్తోంది. రాబోయే ఏడాదిలో కంపెనీ మొత్తం ఆదాయంలో ఎనిమిది నుండి పది శాతం వరకు తెలంగాణ నుంచే వస్తుందని అంచనా వేస్తోంది. ఈ సంవత్సరం రెండు వందల కోట్లు రూపాయల టాప్‌లైన్ సాధించే దిశగా ఉన్న స్పెక్ట్ర కి, వేగంగా పెరుగుతున్న ఐటీ పరిశ్రమ, నివాస అభివృద్ధి కారణంగా హైదరాబాద్ సహజమైన విస్తరణ కేంద్రంగా మారింది ఈ విస్తరణలో భాగంగా డిజైన్ డెమోక్రసీ రెండు వేల ఇరవై ఐదులో స్పెక్ట్ర పాస్టెల్ పోయిజ్ అనే భారతదేశపు తొలి పాస్టెల్ క్వార్ట్జ్ కలెక్షన్‌ను ఆవిష్కరించింది. నాలుగు ప్రత్యేకమైన రంగులతో రూపొందిన ఈ కలెక్షన్, ఆధునిక భారతీయ ఇంటీరియర్స్ డిమాండ్‌ను తీర్చేలా, గ్లోబల్ డిజైన్ అభిరుచులతో కూడినదిగా నిలిచింది. స్పెక్ట్ర తెలంగాణలో ఒమ్నీ-చానల్ వృద్ధి వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఇందులో ప్రాంతీయ ప్రదర్శనలు, నాటకశాల ప్రమోషన్లు, ఆధునిక ప్రదర్శన కేంద్రాలు, ప్రముఖ ఆర్కిటెక్ట అవుట్‌రీచ్ కార్యక్రమాలు ఉన్నాయి. అదనంగా, హైదరాబాద్‌లో ప్రధాన పికిల్‌బాల్ టోర్నమెంట్తో పాటు “రెసిపీస్ కాస్ట్ ఇన్ స్టోన్” సాంస్కృతిక ప్రచారాన్ని ప్రవేశపెట్టే ప్రణాళిక ఉంది. స్పెక్ట్ర వ్యవస్థాపకుడు అంకిత్ జైన్ మాట్లాడుతూ “తెలంగాణ, ముఖ్యంగా హైదరాబాద్ దేశంలో మూడవ అతిపెద్ద లగ్జరీ రియల్ ఎస్టేట్ మార్కెట్‌గా ఎదుగుతున్నది. పాస్టెల్ పోయిజ్ ఆవిష్కరణతో, గ్లోబల్ డిజైన్ మరియు బలమైన పంపిణీ వ్యవస్థను కస్టమర్లకు అందించాలనే మా కట్టుబాటు మరింత బలపడింది” అని తెలిపారు. తెలంగాణతో పాటు స్పెక్ట్ర ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో ఉనికిని ఏర్పరచుకుంది. జైపూర్, కొయంబత్తూరు తర్వాత, ఈ నెలలో అస్సాంలో తొలి ప్రదర్శన నిర్వహించనుంది. డిసెంబర్‌లో హైదరాబాద్ సహా అనేక నగరాల్లో పాల్గొననుంది. భారతదేశపు క్వార్ట్జ్ సర్ఫేస్ రంగంలో తన ఆధిపత్యాన్ని బలోపేతం చేసుకునే దిశగా స్పెక్ట్రకి డిజైన్ డెమోక్రసీ రెండు వేల ఇరవై ఐదు మరో మైలురాయిగా నిలిచింది.

## స్థానిక సంస్థల్లో వైశ్యుల రాజకీయ వాటా తేల్చాల్సిందే.

### వ్యవస్థాపక అధ్యక్షుడు కాచం సత్యనారాయణ గుప్తా.



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వైశ్యుల ఆత్మగౌరవం, హక్కుల సాధనకై రాబోయే స్థానిక సంస్థల ఎన్ని కల్లో వైశ్యుల రాజకీయ వాటా తేల్చాలని వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా. కాచం సత్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరా పార్క్ ( ధర్నా చౌక్) లో వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే సాధన దీక్ష కార్యక్రమానికి రాష్ట్రీయ లోక్ దళ్ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, ముక్కా సాంబశివరావు రాష్ట్రంలోని మన జిల్లాలకు చెందిన వైశ్యులు భారీ ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. కాచం సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ వైశ్యులు పేరికే అగ్రవర్ణాలుగా సమాజంలో కీర్తింపబడుతున్నారని, కానీ రాజకీయంలో అస్పృచులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కార్పొరేట్ , మార్వాడి వ్యాపారాల వల్ల పేద వైశ్యుల వ్యాపారాలు నిర్వీర్యం అయిపోతున్నాయని ,వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో వైశ్యుల జనాభా శాతాన్ని అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ లో వర్గీకరణతో నే పేద వైశ్య విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు వైశ్యుల జనాభా దామాషా ప్రకారం 500 సర్పంచులు, 250 ఎంపీటీసీ, 30 ఎంపీపీ, 30 జెడ్పిటిసి, 200 కౌన్సిలర్లు, 40 కార్పొరేటరులు ,కనీసం ఒక జడ్పీ చైర్మన్, ఒక మేయర్, 15 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు అవకాశం కల్పించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజుల్లోనే ఆర్యవైశ్య కార్పోరేటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఏర్పాటుచేసిన నిధులు కేటాయించ లేకపోవడంతో నిరుపేద ఆర్యవైశ్యులకు న్యాయం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రూ. 100 కోట్ల నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలలో కూడా వైశ్యుల జనాభా ప్రకారం వాటా కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాచం సుష్మా, వైశ్య వికాస వేదిక ట్రస్ట్ సభ్యులు నంగునూరు రమేష్, రామ్ నరేష్, కొత్త రవి, కాచం ఏక్ సాయి, కోడుమూరు దయాకర్, శేఖర్, గిరీష్, గౌరవ సలహాదారులు బొక్క ఈశ్వరయ్య, సంగం నాయకులు శ్యామ్, పూర్ణచందర్, పశుపతి గుప్తా, ప్రభు గుప్తా, రంగా రవీందర్ గుప్తా , నేలాంటి మధు, జిల్లాల నుండి తరలివచ్చిన వైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శక్తివంతమైన సమాజం...ఉజ్వల భవిష్యత్తు లక్ష్యం

### అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శక్తివంతమైన సమాజం, ఉజ్వల భవిష్యత్తు అగర్వాల్ సమాజ్ లక్ష్యం అని తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా అన్నారు. ఈ లక్ష్యాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి, 'శక్తివంతమైన సమాజం, ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా ఒక భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. మంగళవారం జరిగిన అగర్వాల్ సమాజ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ , సమాజంలోని యువకులు, పెద్దలందరినీ సమాజ్ సభ్యత్వంతో అనుసంధానిస్తున్నామన్నారు. ఈ భారీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బద్రీ విశాల్ జీ బన్సల్‌ను ఛైర్మన్‌గా శివ శంకర్ జీ అగర్వాల్‌ను ఛైర్మన్‌గా నియమించారు. అగర్వాల్ సోదర సోదరీమణులందరినీ వారి కుటుంబంలోని యువకులు, పెద్దలందరినీ అగర్వాల్ సమాజ్ సభ్యత్వంతో అనుసంధానించాలని అనిరుధ్ గుప్తా అభ్యర్థించారు. సమాజ ప్రగతి అందరి భాగస్వామ్యంలో ఉందని, సీనియర్ సభ్యుల విధేయత, సహకారం సంస్థకు బలాన్ని, గుర్తింపును ఇచ్చాయని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా వెల్లడించారు. నేడు అదే సంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి కొత్త సభ్యులను చేర్చుకునే దిశగా పనిచేస్తోందన్నారు. ప్రోత్సాహకరమైన ఒక మాటతో, చాలా మంది కొత్త వ్యక్తులు సమాజంలో చేరవచ్చని సీనియర్ సభ్యులతో పేర్కొన్నారు. దేశంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో అగర్వాల్ సమాజ్ తెలంగాణ ఎల్లప్పుడూ తన సేవలనుమనస్ఫూర్తిగా అందించిందని వివరించారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యకలాపాలన్నింటినీ సజావుగా కొనసాగించడానికి అగర్వాల్ సమాజ్ కట్టుబడి ఉందన్నారు. మహిళలు, సోదరీమణులంతా ముందుకు వచ్చి, సభ్యత్వం స్వీకరించి, సమాజ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. సమాజ ప్రగతిలో మీ పాత్ర అత్యంత ముఖ్యమైనదని, అందరూ ముందుకు వచ్చి, ఏకమై, సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఈ చారిత్రాత్మక చొరవలో భాగం కావాలని కోరారు. ఐక్యతతో శక్తి పెరుగుతుందని, శక్తితో భవిష్యత్తు నిర్మించబడుతుందనీ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా పేర్కొన్నారు.

## హైడ్రాక్స్ ఫిట్‌నెస్,రన్నింగ్ పోటీల్లో విజేత అర్పితారెడ్డి నోముల !!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః 'అర్పితారెడ్డి నోముల(44)- సయిదా అర్బర్' టీం హైడ్రాక్స్ లో బ్రాంజ్‌మెడల్ విజేతగా నిలిచారు. డబుల్స్ ఉమెన్ క్యాటగిరిలో గెలిచారు.ఫిట్‌నెస్ కోసం జరిగే ఈ పోటీలు గత నాలుగేళ్ళుగా నిర్వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 3 వేలమంది ఈ పోటీలో పాల్గొన్నారు. 20యేళ్ళుగా అర్పితరెడ్డి రన్నింగ్‌లో ప్రాక్టీస్ చేస్తూ రన్నింగ్ పోటీల్లో జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని విజేతగా నిలిచారు.మారథాన్ రన్నర్‌గా ప్రతిభ చాటుతున్నారు. జర్మని, ప్యారిస్, చికాగోలో జరిగిన పలు పోటీల్లో పోటీల్లో అర్పితారెడ్డి విజేతగా నిలిచారు. ఫిట్‌నెస్ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాక్స్ రన్నింగ్ పోటీ 1కి.మీ వేగంగా పరుగెత్తాలి.పలు ఈవెంట్స్ లో కూడా ప్రతిభ చాటాలి. తాడుతో కట్టిన హెవీవెయిట్‌ను లాగాలి, కుప్పిగంతుల్లా డబుల్స్ తమకు కెటాయించిన మార్గంలో పడి లేస్తూ సాగాలి. ...ఇలా 8 ఈవెంట్స్‌లో ఫిట్‌నెస్ సత్తా చాటాలి.అన్ని క్యాటగిరీల్లో తమ సత్తా చాటారు అర్పితారెడ్డి నోముల టీం!!.నగరానికి చెందిన ప్రపంచ పర్యాటకురాలు, రచయిత్రి, గాయని నర్మదారెడ్డి తనయ 'అర్పితారెడ్డి' నోముల కావడం విశేషం. ముంబైలో జరిగిన ఈ గెలుపు వివరాలను నర్మదారెడ్డి ఓ పత్రికాప్రకటనలో తెలుపుతూ ఈ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసారు. !!

# గౌతంనగర్‌లో ఆర్‌యూబీ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన అధికారులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని గౌతంనగర్ లోని రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద మంగళవారం రైల్వే, ప్రాజెక్ట్ జలమండలి విద్యుత్, జిహెచ్‌ఎంసి అధికారులు పర్యటిం చారు. మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇక్కడి రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్ యుబీ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని అధికారులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి, ప్రత్యేక శ్రద్ధతో ఎట్టకేలకు గౌతంనగర్ లో ఆర్ యుబీ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయన్నారు. ఇక్కడ ఆర్ యూబీ పనులు పూర్తి అయితే గౌతంనగర్, సమీప మల్కాజిగిరి కాలనీల ప్రజలు,వాహన దారుల ట్రాఫిక్ కష్టాలు తీరినట్టేనని ఆమె తెలిపారు. దశాబ్దాల కాలంగా ఇక్కడ పెండింగ్ లో ఉన్న రైల్వే గేట్ సమస్య ఎట్టకేల కు పరిష్కార మార్గం సుగమమవుతుండటం తో గౌతంనగర్ డివిజన్ ప్రజలు, ప్రయాణికు లు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కార్పొరేట ర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు.

ఈ సందర్భంగా గౌతంనగర్ డివిజన్ ప్రజల తరుపున, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## సెక్రటేరియట్‌లో తెలంగాణ అభ్యర్థులకే ఉద్యోగాలు ఇవ్వాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సెక్రటేరియట్‌లో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు కేవలం అర్హులైన అభ్యర్థులకే ఇవ్వాలని అల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివ యాదవ్ డిమాండ్ చేశారు. 2022లో అప్పటి ప్రభుత్వం కాలంలో, సోమేశ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో విడుదల చేసిన నోటిఫికేషన్ కింద 42 బ్యాక్లాగ్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి. అయితే, ఈ పోస్టులను అర్హత లేని కొంతమందికి అక్రమంగా ఇవ్వాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ ఉద్యోగ నియామక ప్రక్రియలో న్యాయం, పారదర్శకతకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ పోస్టులకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొంతమందిని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఎంపికలు కేవలం అర్హతల ఆధారంగా జరగాలని శివ యాదవ్ గారు స్పష్టం చేశారు. బ్యాక్లాగ్ పోస్టులు సామాజిక న్యాయం కోసం ఉద్దేశించబడినవని, వాటిని ఇతర ప్రయోజనాల కోసం వాడుకోవడం అన్యాయం , అక్రమమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నియామక ప్రక్రియలో ఏవైనా అవకతవకలు జరిగితే, విద్యార్థి సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టి పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతను కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశాలు దక్కేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## బీజేఆర్ నగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ లో మంగళవారం స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. స్థానికులు విన్నవించిన సమస్యలపై స్పందించిన ఆయన మాట్లాడుతూ,కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలు కమిటీ హాల్ నిర్మా ణం కోసం ప్రపోజల్స్ సిద్ధం చేయాలని, అలా గే పెండింగ్ లో ఉన్న రోడ్లను పూర్తి చేయాల ని, ప్రమాదకరంగా పరిణమించిన ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల ని, డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని అధి కారులకు సూచించారు. సాధ్యమైనంత

త్వరగా ఆయా సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డిఈ లౌక్య, ఏఈ దివ్యజ్యోతి, జల మండలి మేనేజర్ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, బాబు, ఆంటోనీ, కిషోర్, కాలనీ వాసులు పుట్ట శ్రీనివాస్, నర్సింగరావు, మహ బూబ్, సంతోష్, కృష్ణస్వామి, ఈశ్వర్, శివ, ఇబ్రహీం, శంకర్, మల్లేష్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## దిల్‌సుఖ్‌నగర్ నారాయణ విద్యార్థినికి 'ఖేలో ఇండియా' జాతీయ స్థాయి ప్రథమ బహుమతి




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దిల్‌సుఖ్‌నగర్ నారాయణ స్కూల్ విద్యార్థిని మాలోత్ మెహశ్రీ 'ఖేలో ఇండియా వూషు' జాతీయ స్థాయి క్రీడల్లో ప్రథమ బహుమతి సాధించి పాఠశాలకు గౌరవాన్ని తెచ్చింది.పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సభలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడల్లో రాణించడం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని తెలిపారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు దోహదం చేస్తాయని ఆమె అన్నారు. ఈ సందర్భంగా నారాయణ సంస్థ స్పోర్ట్స్ రివార్డ్ పాలసీ కింద మెహశ్రీకి నగదు బహుమతిని అందించి సత్కరించారు. ఆమె ప్రతిభ ఇతర విద్యార్థులకు ఆదర్శమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.ర్యక్రమంలో స్కూల్ జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమాంబర్, ఆర్ఐ రవిప్రసాద్, ఏఆర్‌పి సురేష్, ఏడీ అశోక్ కుమార్, పీఈటీ గోపి తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### లడ్డు ప్రసాదం కైవసం చేసుకున్న సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వినాయకుని ఆశీస్సులు డివిజన్ ప్రజలందరిపై ఉండాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత అన్నారు. డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో కొలువై నవరాత్రులు పూజలందుకున్న వినాయక లడ్డు ప్రసాదాన్ని రూ. 111000 కైవసం జిల్లా గణేష్ నేత దక్కించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ వినాయకుడి ప్రసాదం లడ్డును పొందే భాగ్యం నాకు దకింది అని అన్నారు. వినాయకుడి కృపతో అన్ని విజయాలు కలగాలని నాకు ఈ అవకాశం కల్పించిన ఎలమ్మబండ వినాయక భక్త బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

## కశ్మీర్ యువతను ప్రోత్సహిస్తే మంచి క్రికెటర్లు అవుతారు

### జమ్మూ, కశ్మీర్ ముఖ్యమంత్రితో, మాజీ ముఖ్యమంత్రితో మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జమ్మూ, కశ్మీర్ ప్రాంతంలో ప్రతిభ కలిగిన క్రికెటర్లు ఎంతో మంది ఉన్నారని వారికి సరైన అవకాశాలు లభిస్తే దేశం తరపున ఆడే స్తతా ఉందని భారత మాజీ క్రికెట్ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్ అన్నారు. జమ్మూ, కశ్మీర్ పర్యటనలో ఉన్న మహ్మద్ అజారుద్దీన్ జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాలను మర్యాదపూర్వకంగా కలిశారు. మూడు రోజులుగా జమ్మూ కశ్మీర్‌లో యువ క్రికెటర్లను తాను కలిశానని ఆటలోని మెళకువలను నేర్పించానన్నారు. సుదీర్ఘ కాలంగా అవకాశాల కోసం వేచి చూస్తున్న యువతకు ప్రభుత్వం ఇటీవల ప్రోత్సాహం కల్పిస్తుండటం అభినందనీయమని అన్నారు.

సూర్య
www.suryaa.com



# కేసీఆర్ బస్తీలో ఘనంగా 'మిలాడ్ ఉన్ నబీ జల్సా'

## మహ్మద్ ప్రవక్త బోధనలు ఆచరణీయం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మహ్మద్ ప్రవక్త బోధనలు ప్రతి ఒక్కరికి ఆచరణీయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మౌలాలి డివి జన్ ఆర్టీసీ కాలనీ సమీపంలోని కేసీఆర్ బస్తీలో 'మిలాద్ ఉన్ నబీ' కార్యక్రమం జరిగింది. స్థానిక ముస్లింలు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ రాష్ట్ర నేత, ఎంబీసీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్, వైఆర్ టీవీ, ప్రజావెలుగు ఎండీ రంజిత్ రెడ్డి, తొలి వెలుగు రిపోర్టర్ రఘు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు హజరై స్థానిక ముస్లింలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మహ్మద్ ప్రవక్త దాతృత్వం, కరుణ,ధార్మిక చింతన, సర్వ మానవాళి ఐకమత్యాన్ని అకాంక్షించారన్నారు. మహ్మద్ ప్రవక్త బోధిం చిన ధర్మ, సత్యమార్గంలో సర్వమానవాళినడుచుకోవాలని ఆయన సూచించారు. మహమ్మద్ ప్రవక్త మానవాళికి గొప్ప సందే శాన్ని ఇచ్చారని తెలిపారు. సమాజంలో ప్రతిఒక్కరూ పరమత సహనంతో వ్యవహరించాలని, అన్ని వర్గాల ప్రజలు పరస్పరం తభ పండుగలను, ఉత్సవాలను ఐక్యంగాజరుపుకోవాలని, ఎల్లవేళలా వారు సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అంతకు ముందు ఎమ్మెల్సీ, తీన్మార్ మల్లన్న, బీఆర్ఎ స్ రాష్ట్ర నేత, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ, మహమ్మద్ ప్రవక్త సిద్ధాంతాలకు అనుగుణం గా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచిం చారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు అనుసర ణీయమన్నారు. ఈ సందర్భంగా నిర్వాహ కులు పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు అమీనుద్దీన్, భాగ్యనంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, హబీబుద్దీన్, దుంబాల సత్తయ్య, వంశీ ముది రాజ్, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మేకల రాము యాదవ్,వాసగోని శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నాయకులు నవాబ్, పాషా, రుక్మతుల్లా, లియాసత్ అలీ, స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.

# ఐక్యతకు ప్రతీక వినాయక శోభాయాత్ర : ఎమ్మెల్యే వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ : గణేష్ ఉత్సవాలు ఐక్యతకు ప్రతీక గా నిలుస్తున్నాయని, సంఘటితంగా ప్రశాంత వాతా వరణంలో జరుపుకుందామని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పిలుపునిచ్చారు. 130 సుభాష్ నగర్ డివిజన్ పైప్ లైన్ రోడ్డులో జై భవానీ టెంట్ హౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన వినాయక శోభాయాత్ర కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గజాననుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక శోభాయాత్ర ఐక్యతకు ప్రతీక అని, ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని అన్నారు. ఎలాంటి అసాంఘిక, అశ్లీలతకు తావులేకుండా సంప్రదాయ బద్ధంగా వినాయక శోభాయాత్రను, నిమజ్జన వేడుకను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, డివిజన్ గౌడ సంఘం నాయకులు సతీష్ గౌడ్, మైనార్టీ నాయకులు ఇస్మాయిల్, నిర్వాహకులు రమేష్, రాములు, కేసర్, రాము, యూ.నరేష్, వెంకటేష్, ఉపేందర్, నరేష్, శేఖర్, రోహిత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతానికి సహకరించిన మల్కాజిగిరి పోలీసులకు కృతజ్ఞతలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాలు, వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి, ప్రశాంత వాతావరణంలో విజయ వంతంగా ముగిసిన సందర్భంగా దీనికి సహకరించిన పోలీస్ లకు స్థానికులు కృత జ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాజి గిరి ఏసీపీ చక్రపాణి, సిఐ సత్యనారాయణల ను కలిసి శాలువాలతో సన్మానించి ధన్యవా దాలు తెలియజేశారు. అదే విధంగా ఈ నెల 14 వ తేది సాయంత్రం 4 గంటలకు, మల్కాజిగిరి లక్ష్మిసాయి గార్డెన్స్ లో బ్రాహ్మశ్రీ గరికపాటి నర్సింహా రావు చే "స్వధర్మే నిధనం శ్రేయహ" అనే అంశం పై జరగబోయే ప్రవచనం కార్యక్రమానికి ఏసీపీ, సిఐలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల్కా జిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్, బీజేపీ జిల్లా కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, కంటెస్టెడ్ కార్పోరేటర్ బక్క నాగరాజు, ప్రముఖ న్యాయవాది శ్రీనివాస్, నాయకులు రాచర్ల శ్రీనివాస్, లక్ష్మణ్, హరి, నవీన్ గౌడ్, రమేష్ గౌడ్, వగ్గు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జియాగూడ కమేళా రోడ్డును సందర్శించిన బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్ మంగళవారం ఉదయం ఆకస్మికంగా జియాగూడ కమేళా రోడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జియాగూడనుంచి రాంసింగ్‌పురాకు వెళ్ళె వంద అడుగుల ప్రధాన రోడ్డుకు ఇరువైపుల వ్యర్థ పదార్థాలు పడవేయడం,పైప్‌లైన్ నిర్మాణ పనులకు సంబంధించిన మట్టి,రాళ్లు,రప్పలు రోడ్డుమీదే అర్ధాంతరంగా పడిఉండడంవల్ల నిత్యం ఈ ప్రధాన రోడ్డు మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నందున, బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్ ఆకస్మికంగా ఈ రోడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రక్కనే మేకలు,గొర్రెల క్రయ,విక్రయాలు జరుగుతున్నాయని,ఏక్కడ పడితే,అక్కడ వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తే సహించేదిలేదని,మరోసారి రోడ్డును అనుకుని వ్యాపారాలు నిర్వహించకుండా గట్టీ చర్యలు తీసుకోవాలని వెటనరీ డాక్టర్‌ను,ఎ.ఎం.హెచ్.ఓ.లను ఆదేశించారు. రాంకీ సంస్థద్వారా త్వరగా రోడ్డుమీద ఉన్న వ్యర్థ పదార్ధాలను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బల్దియా కార్వాన్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ షఫిఉల్లా,సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని మాజీఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం నివాసి దుంపల భాస్కరా రావు అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరడం జరిగింది. ఆయన వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి రూ. 2. 50 వేల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేపించి, మంగళవారం లబ్ధిదారులకు కూన శ్రీశైలం గౌడ్ తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధి సీఎం సహాయ నిధి అని, ఆరోగ్య సమస్యల వల్ల ఎదుర్కొంటున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఈ సహాయం అందిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, పి నరసింహమూర్తి, టి శ్రీనివాస్, కే మల్లేష్, వీరయ్య, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కలిసిన ఎఫ్‌సిఐ కాలనీ వాసులు



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై మంగళవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో డ్రైనేజ్, రోడ్డు,విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని,మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ఉప్పలపాటి ఈ సందర్భంగా మాట్లాడుతూ దశల వారీగా మియాపూర్ డివిజన్ ఎమ్మెల్యే గాంధీ సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ గౌడ్, మియాపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుప్రజ, ఎఫ్సీఐ కాలనీ వాసులు వెంకటేశ్వర్ రావు,హరి కృష్ణ, రాశిల్, రామకృష్ణ, జితేందర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో మంగళవారం కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెల ంగాణ భాషా దినోత్సవాన్ని ఘన ంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపల్ సురేష్ బాబు మాట్లాడుతూ కవిత్వం ద్వారా తెలంగాణ జీవన నాడీని పట్టిన కవి కాళోజి అని అన్నారు. తెలుగు శాఖ అధ్య క్షులు నరసింహ ప్రాచీన కాలం నుంచి ఆధునిక వరకు జరిగిన తెలంగాణ భాష పరిణామాన్ని వివరించారు. అంతకుము ందు కాలజీ చిత్రపటానికి పూల మాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, అధ్యాప కులు వెంకటలక్ష్మి, శశిధర్, యాదయ్య, మల్లేశం, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన అలనాటి సినీ సంగీత విభావరి




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 9 : కాకినాడ మ్యూజికల్ గ్రూపు ఆధ్వర్యంలో బాలివుడ్ అలనాటి హిందీ, తెలుగు సినీ సంగీత విభావరి సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ప్రకాష్ చౌహాన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1996లో కాకినాడ మ్యూజిక్ గ్రూప్ స్థాపించి అనేకమంది గాయని, గాయకులను ప్రోత్సహించడం సంతోషదయకమన్నారు. సాంస్కృతిక వారసత్వంతో పాటు జాతీయ సమైక్యత ప్రోత్సహించడానికి కృషి చేస్తున్న సంస్థ వ్యవస్థాపకుడు జి.ఎస్.జె. కుమార్ అభినందించారు. అనంతరం డాక్టర్ ప్రకాష్ చౌహాన్ దంపతులను ఘనంగా సన్మానించారు. సభకు ముందు అంతర్జాతీయ గాయకుడుఎండీ. ఉస్మాన్ , ఎండీ. ఒమర్ బి. వెంకన్నబాబు, సినీ నేపథ్య గాయని బి. శారద సాయి, హెచ్‌వివిఎస్ రామ లక్ష్మి, సినీ ప్లేబ్యాక్ సింగర్ జి. ఇందునయన, ఎవి అశ్మిత రెడ్డి, సర్ణ్యక్షిత ఆలపించిన సినీ గీతాలు అలరించాయి. స్వర కిన్నెర డాక్టర్ సిహెచ్ త్రినాథరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి .ఉమాదేవి, శాస్త్రవేత్త డాక్టర్ వైవిఎన్ కృష్ణ మూర్తి డి. శాంతన్ కుమార్, సైకాలజిస్ట్ జాన్ హేమంత్ కుమార్ , సినీ నేపథ్య గాయకుడు డాక్టర్ రామాచారి కోమాండూరి, నంది అవార్డు గ్రహీత వినోద్ బాబు, ప్రముఖ రచయిత్రి కామరాజుగడ్డ వాసవదత్త రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న బీరంగూడలో 'హస్తముద్రల' పై... శ్లోక పఠనం" కార్యక్రమం



చందానగర్,మేజర్ న్యూస్ : ప్రముఖ భరతనాట్య గురువు కోమలి శంకర్ ఆధ్వర్యంలో శ్రీ సౌఖ్య నృత్య కళా నికేతన్ సంస్థ నేతృత్వంలో ఈ నెల 20న బీరంగూడ గుట్ట లో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఐదు వందల మంది చిన్నారులతో అభినయ దర్పణం లో పేర్కొన్న ప్రకారం గా హస్తముద్రలపై శ్లోక పఠనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని వండర్ బుక్ వరల్డ్ రికార్డు సంస్థ నమోదు చేయనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, ప్రముఖ సినీ నటులు ఆధ్యాత్మికవేత్త తనికెళ్ళ భరణి ,సంగీత నాట్యాచార్యులు ,యక్షగాన కంఠీరవ డా. పసుమర్తి శేషుబాబు,భరతనాట్య చారిణి నిర్మలా ప్రభాకర్ ,రాజమండ్రి నుండి డాక్టర్ ఆరవ అనిల్ ,తాతా వరప్రసాద్,కామరాజు నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# 'లంబాడా హక్కుల పరిరక్షణ కోసం సేవాలాల్ సేన ముందుంటుంది'

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : లంబాడా హక్కుల పరిరక్షణ కోసం సేవాలాల్ ముందుంటుందని సేవాలాల్ సేన వ్యవస్థాపకులు సంజీవ్‌నాయక్ అన్నారు. బాగ్‌లింగంపల్లి లంబాడి తండాలో సేవాలాల్ సేన వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ సభ జరిగింది.రాష్ట్రనేత హుస్సేన్ నాయక్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సంజీవ్ నాయక్ మాట్లాడుతూ పది సంవ్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్రంలోని అన్ని తండాల్లో సేవాలాల్ సేన జెండా ఎగురుతుందన్నారు. కేంద్రకార్యాలయం లంబాడి బస్తీలో గౌరవ అధ్యక్షులు భాను హుస్సేన్ నాయక్ జెండా ఆవిష్కరణకు అధ్యక్షత వహించారు. 'తండాల్లో మా రాజ్యం మేం నిర్మించుకుంటామని"నేతలు నినాదాలు చేసారు. తండాలను గ్రామ పంచాయితీలుగా తీర్చిదిద్దేందుకు సేవాలాల్‌సేన విశేష కృషిచేసిందని వక్తలు పేర్కొన్నారు. సేవాలాల్ మహరాజ్‌జయంతిని రాష్ట్ర వేడుకగా అధికారికంగా జరిపించడంలో సేవాలాల్ సేన చేసిన కృషి చారిత్రాత్మకమ్మన్నారు పోడు భూములకు పట్టాలు ఇప్పించిన ఘనత ఖమ్మంలో విజయవంతం అయ్యిందన్నారు. లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీసే ప్రయిత్నాలను తాము చూస్తూ ఊరుకోమని నేతలు పేర్కొన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితానుండి తొలగించేందుకు రాజకీయ పార్టీలు చేస్తున్న



కుట్రలను భగ్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన గ్రేటర్ హైదరాబాద్‌అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్ స్వాగతం పలుకగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సోముల నాయక్ , సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు రాజు రాథోడ్,లాలు నాయక్ బాలకృష్ణ నాయక్,ప్రవీణ్‌నాయక్ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## అన్యాయాలపై అణచివేతలపై ధిక్కార స్వరం కాళోజీ



చార్మినార్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం లోని అన్యాయాలపై, అణచివేత లపై ధిక్కార స్వరం కాళోజీ అని శాలిబండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బహదూర్ పుర మండల ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్ హరి నారాయణ తెలిపారు. మంగళవారం నాడు పాఠశాల ప్రాంగణంలో కాళోజీ జయంతి,స్వయం పాలన దినోత్సవ కార్యక్రమం ఘనంగా సన్మానించారు. బహదూర్ పుర మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులు గా డాక్టర్. ఎస్. విజయ భాస్కర్, మధుసూదనరావు, సంధ్య ముగ్గురు ఇదే పాఠశాల ఉపాధ్యాయులు కావడం ఎంతో అభినందనీయం అని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు గా చేసి అనుభవాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు అనురుద్దరావు, మధుసూదనరావు, డాక్టర్. ఎస్. విజయ భాస్కర్, సంధ్య, అంజలి, మంజుల,శ్రీదేవి,ప్రేమిల, రవికాంత్, పాఠశాల జూనియర్ అసిస్టెంట్ లు అనిల్ కుమార్, సుధేష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు సర్వేపల్లి రాధాకృష్ణన్, కాళోజీ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు.

# కాలుష్య నియంత్రణ మండలిలో కాళోజి జయంతి వేడుకలు



సనత్ నగర్,మేజర్ న్యూస్:తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) కార్యాలయంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ వేడుకల్లో బోర్డు ఉన్నతాధికారులు,సిబ్బంది కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కాళోజి తెలంగాణ సాహిత్యం,స్వాతంత్ర్య పోరాటం, సామాజిక సేవకు ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. కాళోజి రచనలు సామాన్య ప్రజల ఆశయాలను ప్రతిబింబించాయని,అవి మానవతా విలువలు,సమానత్వం,సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించాయని గుర్తుచేసుకున్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ డి.కృపానంద్, సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ వినయ్ కుమార్ నాయుడు,ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.నాగేశ్వర రావుతో పాటు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా టిఎన్‌జివోస్ కార్యాలయంలో ఘనంగా ప్రజా కవి కాళోజి జయంతి వేడుకలు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: టిఎన్‌జివోస్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం నాంపల్లిలోని గృహకల్పలోగల జిల్లా కార్యాలయంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీలు పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజీ అన్యాయాన్ని ఏదిరించడంలో నా వాళ్లెవరు లేరన్న భయంలేదుఅని చెప్పిన మాటలు తరతరాలకు స్ఫూర్తీనిస్తాయన్నారు. నా గొడవ అనే పేరుతో ఆయన వ్యక్తంచేసిన భావాలు వవేలం ఆయన వ్యక్తిగతమైనవికాదని,అవి యావత్ తెలంగాణ ప్రజల ఆవేదన అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,ఖాలీద్, ముఖీమ్ ఖురేషి,కె.శ్రీకాంత్, సుమన్,లక్ష్మణ్‌రావు, నజీర్ అహ్మద్, గోవర్ధన్‌రెడ్డి, నర్సింగ్‌రావు, తూంకుంట రాజు,నరేంద్ర,సుధాకర్,షేక్ చాంద్‌పాష,శ్రీనివాస్, సాహితి,శ్రీదేవి,ముస్తఫా, వహీద్,సోఫియాన్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సమాజాన్ని తన కవితలతో జాగృతం చేసిన గొప్ప ప్రజాకవి కాళోజీ
### జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్





హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):తెలంగాణ సమాజాన్ని తన కవితలతో జాగృతం చేసిన గొప్ప ప్రజాకవి కాళోజీ అని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. మంగళవారం ప్రజాకవి కాళోజీ జయంతినీ పురస్కరించుకుని జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోఆయన చిత్రపటానికి కమిషనర్ ఆర్ వి కర్ణన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ భాషా సాహిత్యానికి కాళోజీ చేసిన సేవలన కమిషనర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తెలంగాణ యాస, భాష కోసం వారు చేసిన కృషికి గుర్తింపుగా కాళోజీ జయంతినీ తెలంగాణ భాషా దినోత్సవ జరుపుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. తెలంగాణ భాషకు అస్తిత్వ స్పృహను పెంచడంలో కాళోజీది కీలకపాత్ర అని కొనియాడారు. కాళోజి స్ఫూర్తి, తెలంగాణ సాధనలో, ప్రగతిలో ఇమిడి ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ గీతా రాధిక, సీఈ సహదేవ్ రత్నాకర్, విజిలెన్స్ అదనపు ఎస్పీ సుదర్శన్, డీఎస్పీ నరసింహా రెడ్డి,

## బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో చెట్టుకు కొత్త జీవం పోసిన ట్రాఫిక్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోస్టాఫీస్‌నుంచి సేఫ్ ఎక్స్‌ప్రెస్‌వరకు ఉన్న రోడ్డుపై ఉన్నా భారీ తుమ్మ చెట్టు వాహనాల రాకపోకల ప్రయాణానికి తీవ్ర ఆటంకం కలుగుతుండడంతో, ప్రయాణికుల భద్రతకు ఏలాంటి ముప్పు కలుగకుండా ఉండేందుకుగాను బేగంపేట్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆదేశాలమేరకు ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ జోయెల్ డేవీస్ పర్యవేక్షణలో ట్రాఫిక్ డి.సి.పి. -1 రాహుల్ హెగ్డే మార్గదర్శకత్వంలో మంగళవారం ఆ చెట్టును సేఫ్ ఎక్స్‌ప్రెస్‌నుంచి బాపూజీనగర్ వైపు వెళ్ళే కుడివైపు రోడ్డుపై తుమ్మ చెట్టును రోడ్డునుంచి జే.సి.బి.తో భూమినుంచి వ్రేళ్లతోసహా భూమినుంచి పైకి తీసి,ఇదే చెట్టును పునఃస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ సిబ్బందికూడా ఎంతో సహకరించినట్లు ట్రాఫిక్ -1 నార్త్‌జోన్ ఏ.సి.పి. జి. శంకర్ రాజు, ట్రాఫిక అదనపు ఇన్‌స్పెక్టర్ జి. జానకిరామ్, ఎస్.ఐ. పి. విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎండిఏ ఈవై ఆధ్వర్యంలో "స్టేక్‌హోల్డర్స్ కన్సల్టేషన్" వర్క్‌షాప్

## హెచ్‌ఎండి కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యూనిఫైడ్ డెవలప్మెంట్ బిల్డింగ్ కోడ్ (%ఖణదీజ%) రూపకల్పన ప్రక్రియను ప్రారంభించింది. ఇది పట్టణాభివృద్ధి కోసం నియంత్రణ వ్యవస్థను ఏకీకృతం చేయడం, బలోపేతం చేయడం వైపు ఒక మైలురాయి వంటి చర్య. ఈ దిశగా, ఎర్నస్ట్ %ఉ% యంగ్ (%జ్%) సంస్థ కన్సల్టెంట్లుగా నియమించబడి, తెలంగాణలో అమలులో ఉన్న విధానాలను ఇతర జాతీయ, అంతర్జాతీయ కేస్ స్టడీలతో పోల్చుతూ సమగ్ర సమీక్ష నిర్వహించింది. వారి పరిశీలనలు, గమనికలు, ఉత్తమ పద్ధతులు యూనిఫైడ్ కోడ్ ముసాయిదాకు పునాది కావడం జరిగింది. ఈ రోజు ఉదయం, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (%ఎవీణాూ), జ్% కలిసి లిస్టేక్‌హోల్డర్ కన్సల్టేషన్ వర్క్‌షాప్‌లిను నిర్వహించాయి. ఈ వేదికలో ప్రభుత్వ, గవర్నమెంట్యేతర విభాగాల నుంచి సూచనలు, అభిప్రాయాలు సేకరించబడ్డాయి. పాల్గొన్న వారి సలహాలు, చర్చలు అన్నీ నమోదు చేసి, %ఖణదీజ% రూపకల్పనలో పరిగణనలోకి తీసుకోబడతాయి. ఈ కార్యక్రమానికి సర్ఫరాజ్ అహ్మద్, మెట్రోపాలిటన్ కమిషనర్, ప్రారంభోపన్యాసంలో మాట్లాడుతూ... యూనిఫైడ్ కోడ్ తయారీలో ప్రతి ఒక్కరి నిర్మాణాత్మక భాగస్వామ్యం ఎంత ముఖ్యమో హైలైట్ చేస్తూ సస్టైనబిలిటీ, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (%జుశీణదీ%), ఇన్‌క్లూజివిటీ. అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ యు డి బి సి దేశంలోనే తొలిసారి ప్రవేశపెట్టే రూపకల్పన అవుతుందని ఆయన దృష్టికోణం వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో , జిహెచ్ఎంసి, సి డి ఎం ఏ, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ఎస్ బి, విద్యుత్ శాఖ, మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్మెంట్ బోర్డ్, హైడ్రా , మున్సిపల్ కార్పొరేషన్లు, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ, డిటిసిపి వంటి కీలక శాఖల ప్రతినిధులు పాల్గొని విలువైన అభిప్రాయాలను పంచుకున్నారు. **వర్క్‌షాప్‌లో అధికారుల సూచనలు:** జిహెచ్ఎంసి కమిషనర్ : నియమాలను సులభతరం చేయడం, శాఖల మధ్య మెరుగైన సమన్వయం అవసరం. లిపంచాయతీ రాజ్ %ఉ% గ్రామీణాభివృద్ధి కమిషనర్ : నియమాలు సులభంగా అర్థమయ్యేలా, గ్రామీణ-పట్టణ ప్రాంతాలన్నిటికీ సమానంగా అమలయ్యేలా ఉండాలి. హెచ్ఎం డబ్ల్యూ ఎస్ఎస్ మేనేజింగ్ డైరెక్టర్ : నీటి ఫీజిబిలిటీ సర్టిఫికెట్లు ఆన్‌లైన్‌లో జారీ అవుతున్నాయి. వీటిని బిల్డింగ్ పర్మిషన్ సిస్టమ్‌తో అనుసంధానం చేయడం జరుగుతోంది. మూసి రివర్‌ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి : మూసి నది పునరుజ్జీవన పనులు త్వరలో ప్రారంభం అవుతాయి. ప్రత్యేక పారిశ్రామిక పార్కుల ప్రణాళిక అవసరం. లి హైడ్రా కమిషనర్ : నాళాలు, చెరువులు పక్కన ప్రత్యేక నిబంధనలు రూపొందించాలి. వీటికి సంబంధించిన నోటిఫికేషన్లు త్వరలో విడుదల అవుతాయి. జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్లులిలి: మాస్టర్ ప్లాన్ మరింత సౌలభ్యంగా ఉండాలి. భవనాల ఎత్తు పెంచే అనుమతులు, భూ వినియోగ వర్గీకరణను జియోకోఆర్డినేట్ల ద్వారా గుర్తించే విధానం ఉండాలి. ప్రైవేట్ స్టేక్‌హోల్డర్లు (%జ=జుణూ×, చీూ=జుణజూ, ×ఫూ×, ×అర్‌ఉబ్వ



శీట చాతీఎష్ట్రఉవఙ్ం, CII, TBF, IGBC)**: కొత్త నియమాలు వినియోగదారుకు అనుకూలంగా ఉండాలి. ప్రస్తుత ప్రభుత్వ ఉత్తర్వులను (%+ాం%) సవరించాలి. లేఅవుట్లలో అదనపు భూమిని వాణిజ్య ప్రయోజనాల కోసం తప్పనిసరి కేటాయించడం, విద్యుత్ శాఖలు విధిస్తున్న అదనపు భూ అవసరాలు అభివృద్ధిదారులపై భారమవుతున్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సెషన్‌ను డైరెక్టర్, టౌన్ %ఉ% కంట్రీ ప్లానింగ్, తెలంగాణ ముగించారు. పాల్గొన్న అధికారుల సూచనలు విలువైనవిగా పేర్కొన్నారు. చివరగా, హైదరాబాద్ మెట్రోపాలిటన్ కమిషనర్ మాట్లాడుతూ .. యు డి బి సి రాష్ట్రంలో బలమైన, భవిష్యత్ దృష్టితో కూడిన కోడ్‌గా నిలుస్తుంది. ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాల సుస్థిరమైన, సమగ్ర అభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తుంది. విభిన్న శాఖలు, అర్బన్ ప్లానర్లు, పరిశ్రమ భాగస్వాములు, డెవలప్‌మెంట్ ఫోరమ్‌ల నుండి వచ్చిన సహకారం నియమాలను సరళమైనవి, పారదర్శకమైనవి, కాలానుగుణంగా మార్పులు చెందగలవిగా మలచడానికి పునాదిగా పనిచేస్తుంది.

### విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయులే : మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయులేనని మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ అభివర్ణించారు. మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మాజీ సర్పంచ్, బాచుపల్లి మాజీ కార్పొరేటర్, ఎన్ఎంసి ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ స్కూల్ టీచర్స్ ని ఎంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ఇతర వృత్తులను సృష్టించే ఏకైక వృత్తి బోధన అని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి చాలా విశిష్టమైనదని, ఈ వృత్తి ద్వారానే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. బాచుపల్లి ప్రైమరీ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్, బాచుపల్లి, ప్రైమరీ స్కూల్-రాజీవ్ గాంధీ నగర్, ప్రైమరీ స్కూల్- శ్రీ సాయి నగర్ కాలనీ, ప్రైమరీ స్కూల్-ఇందిరా నగర్ కాలనీలలోని ఈ 5 పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, ఏపీఎం యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల ఫార్చ్యూన్ హోమ్స్ లేఔట్ అవకతవకలపై విచారణ

▶▶ డబ్బులు తీసుకుని మోసం చేసారని జాతీయ ఎస్టీ కమీషన్‌కు బాధితుల మొర

▶▶ కందుకూరు ఆర్డీవో, ఇబ్రాహింపట్నం ఏసీపీలను డిల్లీలో విచారణ




కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 09): కందుకూరు మండలం ముచ్చర్లలో ఫార్చ్యూన్ హోమ్స్ లే ఔట్‌లో అవతకతవకలు జరిగాయని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ముందు బాధితులు మొర పెట్టుకున్నారు. మంగళవారం కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఇబ్రాహింపట్నం ఏసీపీ రాజు డీల్లీలోని ఎస్టీ కమీషన్ ముందు హాజరయ్యారు. ఆర్డీవో తెలిపిన వివరాల ప్రకారం ముచ్చర్లలోని సర్వేనంబర్ 50లో 100 ఎకరాలలో లే ఔట్ వేశారని అందులో రిజిస్ట్రేషన్‌లు కూడా జరిగాయని షెడ్యూల్ తెగల వద్ద(ఎస్టీ)ల దగ్గర రోసిరెడ్డి అనే వ్యక్తి డబ్బులు తీసుకుని వారికి అగ్రిమెంట్లు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయకుండా వేధిస్తున్నాడని బాధితులు కమీషన్ ముందు వాపోయారు. దీనిలో దేవిలాల్, పాండు అను వ్యక్తులు మధ్యవర్తులు ఉండి ఎన్ఎఫ్‌సీ సంస్థలో పనిచేసే వారి నుండి కాకుండా ఇతర వ్యక్తుల వద్ద డబ్బులు వసూలు చేసి రోసిరెడ్డి అనే వ్యక్తిద్వారా ప్లాట్లు సెల్ అగ్రిమెంట్ చేసి రిజిస్ట్రేషన్ చేయకుండా తప్పించుకు తిరుగుతున్నాడని బాధితులు ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయంలో గిరిజనులను మోసగించిన వ్యక్తులపైకఠిన చర్యలను తీసుకోవాలని కమీషన్ ఆదేశించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఏసీపీ తెలిపారు. ఇందులో హెచ్ఎండీఏ అనుమతులు ఉన్నందున తర్వాతి విచారణకు వారికి కూడా నోటీసులుఇవ్వాలని కమీషన్ సభ్యులు ఆదేశించారు. బాధితుల దగ్గర రోసిరెడ్డి డబ్బులుతీసుకుని అగ్రిమెంట్లు చేసి రిజిస్ట్రేషన్ చేయకపోవడం నిజమేనని ఆర్డీవో తెలిపారు. అన్ని విషయాలపై మరొకసారి కమీషన్ ముందు పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని కమీషన్ సభ్యులు ఆదేశించారు.

## విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వం

-ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09)ః ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ అన్నారు. ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు పైచదువులకు వెళ్లాలంటే వారికి సర్టిఫికేట్ ఎంతో అవసరమని, కళాశాలల చుట్టు తిరుగుతు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇస్తానని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతుందన్నారు. ఇప్పటికైన విద్యార్థులపై నిర్లక్ష్యం వీడి ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి హారిక, సభ్యులు శ్రావణి, మానస, హారిక, భరత్, శివ, ప్రణవ్, వివేకానంద, హరికిష్ణ, ప్రశాంత్, ఆకాష్ తదితరులు ఉన్నారు.

## ఆదర్శ పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 09)ః తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి కాళోజి నారాయణరావు అని చేవెళ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి అన్నారు. కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో మంగళవారం తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు నిర్వహించి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు తెలుగు భాష గొప్పతనం తెలిపే విధంగా నృత్యాలు, ఉపన్యాసం, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా ప్రజలలో రాజకీయ చైతన్యం తీసుకురావడమే కాకుండా స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల గుండెల్లో ఎప్పటికి నిలిచిపోతారన్నారు. అనంతరం విద్యార్థులకు తెలుగు భాష గొప్పతనం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్, శ్రీనివాస్‌గౌడ్, శివకుమార్, వినోద్, బాబు, అంజినప్ప, స్వప్న, వీణ, షాహిన్, హర్షవర్ధన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీలు, రైతు వేదికల వద్ద యూరియా బస్తాలను తీసుకోవాలి

కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 9): కొందుర్గు మండలంలోని రెండు పీఏసీఎస్‌లలో, ఆయా గ్రామాల్లోని రైతు వేదికల్లో యూరియా బస్తాలను రైతులు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు ఆగిర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలో యూరియా బస్తాలను రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్, చెర్కుపల్లి, గంగన్నగూడ, మహదేవ్‌పూర్, పర్వతాపూర్, శ్రీరంగాపూర్, సోమారంపాడ్ రైతులు కొందుర్గు సొసైటీలో, తంగళ్లపల్లి, వెంకిర్యాల, చిన్న ఎల్కిచర్ల గ్రామాల రైతులు ఆగిర్యాల సొసైటీ నుంచి, రేగడి చిల్కమర్రి, ఉమ్మెంత్యాల, లాలాపేట్, టేకులపల్లి, భైరంపల్లి, ఉత్తరాస్‌పల్లి గ్రామాల రైతులు ముట్పూర్ రైతు వేదికలో యూరియా బస్తాలను తీసుకోవాలని సూచించారు. రైతులు ఒరిజినల్ పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డులను తీసుకొనివచ్చి యూరియా బస్తాలను తీసుకువెళ్లాని, ఏమైనా సందేహాలుంటే వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని, మంగళవారం వరకు కొందుర్గు మండలానికి 1460 టన్నుల యూరియా వచ్చిందని తెలిపారు.